నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 29 అక్టోబరు 2024 పేజీలు 8

## కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం: సత్య



8 లో...

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా

### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టులు

కొండేపి, మేజర్‌న్యూస్: సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. కేవలం పాఠ్యాంశ సంబంధమైన విషయాలకే పరిమితం కాకుండా మరిన్ని అంశాల పైనా దృష్టి సారించాలని సూచించారు. కొండపిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న జోన్ స్థాయి సైన్స్ ఫెయిర్‌ను సోమవారం ఆమె ప్రారంభించారు. ఫ్యూచర్ ఆన్ 2024-25 పేరుతో రెండు రోజులపాటు జరగనుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంగీత వాయిద్యాలతో కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి వేదికపై ఉన్న ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్స్ వలన విద్యార్థులలో తమ ప్రతిభను చాటుకోవాలనే పోటీ తత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులందరూ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. తద్వారా శాస్త్రీయ ధృక్పథంతో పాటు భయం తొలగి వ్యక్తిత్వ వికాసం కూడా వస్తుందన్నారు. విద్యార్థి దశలోనే అన్ని విధాలా మనోవికాసం సాధించాలని వారిలో స్ఫూర్తి నింపారు. ఉన్నత విద్యాభ్యాసం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం కూడా లభిస్తుందన్నారు. ముఖ్యంగా బాలికలు 18 ఏళ్లు నిండేవరకూ పెళ్లి చేసుకోకుండా చదువుకోవాలని, ఈ దిశగానే 'బంగారు బాల్యం' పేరుతో జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించిందన్నారు. టీచర్లు కూడా విద్యార్థులను తమ సొంత బిడ్డలుగానే భావించి పలు అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏ.పి ఎస్.డబ్ల్యూ.ఆర్ ఈ.ఐ.ఎస్.జిల్లా కోఆర్డినేటర్ డి.జయ మాట్లాడుతూ ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నేపథ్యాన్ని వివరించారు. ఏ.పి.ఎస్.డబ్ల్యూ. ఆర్.ఈ.ఐ.ఎస్. కార్యదర్శి ఆదేశాల ప్రకారం సైన్స్, మ్యాథమాటిక్స్, సోషల్ స్టడీస్, ఐ.సి.టి., ఆర్ట్స్ అండ్ సైన్స్ విభాగాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 21 సైన్స్ ఫెయిర్స్‌లలో 165 ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 11 సైన్స్ ఫెయిర్స్‌లో 95 ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 8 సైన్స్ ఫెయిర్లో 65 ప్రదర్శనలు నిర్వహించి వినూత్న ప్రదర్శన చూపిన 61 మందికి ప్రస్తుతం జోనల్ స్థాయిలో అవకాశం కల్పించామన్నారు. జోనల్ స్థాయిలో 16 నుంచి 20 మందిని ఎంపిక చేసి గుంటూరు జిల్లా ఉప్పలపాడులో నవంబర్ జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు పంపుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎస్.డబ్ల్యూ. ఆర్.ఈ.ఐ.ఎస్. గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ కె.పద్మజ నెల్లూరు జిల్లా కో-ఆర్డినేటర్ కె.జయలక్ష్మి, ఎం.పి.డి.ఓ రామాంజనేయులు, తహసీల్దార్ మురళి, ఎం.ఈ.ఓ.-1 సురేఖ, ఎం.ఈ.ఓ 2 రామారావు, ప్రిన్సిపాల్ అరుణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జగన్‌రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు

### అయిదేళ్ల పాలనలో తొమ్మిదిసార్లు విద్యుత్తు ఛార్జీల పెంపు

### ఏపి జెన్‌కోను నాశనం చేసిందే మీరని మరవొద్దు

### సీఎం చంద్రబాబును విమర్శించే ముందు ఆలోచించుకో

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజం

ఒంగోలు, మేజర్‌న్యూస్: తన 5 ఏళ్ల పాలనలో తొమ్మిదిసార్లు కరెంటు చార్జీల పెంచి పేదలపై మోయలేని భారం మోపిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ విద్యుత్ చార్జీల పెంపుపై మాట్లాడటం సిగ్గుచేటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. నాడు చంద్రబాబు నాయుడు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది మీరు కాదా జగన్ అని ప్రశ్నించారు. నీ అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా విద్యుత్ హెచ్చుతగ్గులతో ఏపీ జెన్‌కోని నాశనం చేసింది నువ్వు కాదా పీపీఏలను రద్దు చేయడం, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు తీసింది నువ్వు కాదా అన్నారు. 2022-23, 23-24 ఇంధన సర్దుబాటు చార్జీలను ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది నువ్వు కాదా జగన్, డిస్కంలు విద్యుత్ ఛార్జీల పెంపునకు ఈఆర్సీ అనుమతి కోరింది నీ హయాంలో కాదా తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల రక్తం తాగిన జగన్‌రెడ్డా.. చంద్రబాబు నాయుడు పాలనను విమర్శించేదన్నారు. నువ్వు చేసిన తప్పిదాలతోనే కదా అనవసరంగా హిందూజా పవర్‌కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చిందని, నీ హయంలో ప్రతి వ్యవస్థ నాశనం అయ్యింది నిజం కాదా అని ధ్వజమెత్తారు. పోలవరం పూర్తి చేస్తా, మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసింది నువ్వు కాదా తప్పులన్నీ వైసీపీ ప్రభుత్వంలో చేసి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని హెచ్చరించారు.






4 లో...

### బాధ్యతగా విధులు నిర్వరించాలి: కలెక్టర్ జె.వెంకటమురళి



4 లో...

### గ్రామసీమల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ఆశయం: ఎమ్మెల్యే

## అర్జీలను పరిష్కరించి ఆనందం నింపాలి

### నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, బాధ్యతతో వ్యవహరించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార పురోగతి, వివిధ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు, ఉపాధి పథకం నిధులతో చేపట్టిన పనుల పురోగతి, జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిపై క్షేత్రస్థాయిలో ఎంపిడిఓలు, తహసీల్దార్లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అంశాలపై ఎక్కువ శాతంలో అర్జీలు వస్తున్నాయన్నారు. జిల్లాలో 33 వేల ఇంకుడు గుంతల నిర్మాణాలు, 7,200 ఫారం పాండ్ నిర్మాణాలు, 1,056 రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో చిన ఓబులేసు, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ లోకేశ్వర రావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, పిడి హౌసింగ్ శ్రీనివాస రావు, సిపిఓ వేంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మానాయక్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల తదితరులు పాల్గొనగా, క్షేత్రస్థాయి నుంచి రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.





## జంపని వారి పాలెంలో 700 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని దిండి పంచాయితీ జంపని వారి పాలెం పరిసర ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు నగరం ఎక్సైంజ్ సీఐ శ్రీరాం ప్రసాద్ సోమవారం సిబ్బందితో దాడులు నిర్వహించగా నాటు సారా తయారీ కోసం దాసి ఉంచిన 700 లీటర్ల బెల్లపు ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు. సారా తయారీ కోసం ఏర్పాటు చేసిన రెండు సారాబట్టీలను కొనుగోని ధ్వంసం చేశామన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు. ఈ దాడులలో కానిస్టేబుల్ కే .వెంకటరమణ, పి .శ్రీనివాస రడ్డి, కే .శ్రీనివాసరెడ్డి, స్టేషన్ డ్రైవర్ పూషాడ భాస్కరరావు పాల్గొన్నారు.

## ఏబీఆర్ కళాశాల విద్యార్థికి యూనివర్సిటీ పరిధిలో ద్వితీయ బహుమతి



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ యువజన ఉత్సవాల సందర్భంగా యూనివర్సిటీ స్థాయిలో వకృత్వ పోటీలలో రేపల్లె ఏబీఆర్ కళాశాల విద్యార్థి పి. ప్రిన్స్ ద్వితీయ బహుమతి సాధించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ టి సి రవిచంద్ర కుమార్ అన్నారు. సోమవారం బహుమతి సాధించిన రెండో సంవత్సరం బిఏ చదువుతున్న విద్యార్థి ప్రిన్స్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడు తూ ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీలలో పాల్గొంటే వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయవచ్చు అని అవి ఆ విద్యార్థికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అనంతరం ఎన్. ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎమ్ దాసు,అధ్యాపకులు ఎం. భీమయ్య,డి. సంపూర్ణ రావు తదితరులు విద్యార్థి ప్రిన్స్ ను అభినంధించినారు.

## రత్తయ్య కుటుంబానికి ఆర్ధికసాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం మల్లెల వారిపాలెంకి చెందిన కాగిత రత్తయ్య మరణించారు.పేరలి నరసయ్య ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి సహాయ సహకా రంతో కర్లపాలెం మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5000 నగదును రత్తయ్య కుటుంబం కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాగిత విజయ రాజు, దేవరంపాటి రాజా, మద్దిబోయిన బుల్లియ్య, జోగి సురేష్, జోగి రాజేష్, దాసరి రత్నరాజు,జోగి ఇశ్రాయేలు, కాగిత యేసుబాబు,కాగిత యేషయ్య,షేక్ జానిభాషా, షేక్ సుభాని ,జోగి బోజేష్, జోగి రత్నదాసు, గేరా రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రంధాలను చదివి జ్ఞానంను పొందాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రంధాలను చదివి జ్ఞానంను పొందాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం శాఖా గ్రంధాలయంను సోమవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించి రికార్డులను తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల యాధికారి రమణమ్మ ,కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

# బిఇసిలో వీఎల్ఎస్ఐఐ మూడు రోజుల శిక్షణా కార్యశాల




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని ఈ ఈ ఈ విభాగం నందు వీఎల్ఎస్ఐ డిజైన్ ఫ్లో, హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ విత్ ఈ డి ఏ టూల్స్ పై మూడు రోజుల హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేనీ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహన్ రావు, సెక్రెటరీ మానం నాగేశ్వరరావు, గెల్లి దిలీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకృష్ణ, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్, ఈ ఈ ఈ విభాగాధిపతి డాక్టర్ ఎన్ రమాదేవి, సీనియర్ ప్రొఫెసర్ జి రవికుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి మావెన్ సిలికాన్ వి ఎల్ ఎస్ ఐ, సిస్టం ట్రైనింగ్ సెంటర్ నుంచి సీనియర్ ఫ్యాకల్టీ గా ఉన్న బసవరాజు రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఈ కార్యక్రమమునకు హాజరైన బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థుల యొక్క ప్రతిభ మెరుగుపడుతుంది అని ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ ఈ ఈ విభాగాన్ని అభినందించారు. కార్యక్రమానికి డాక్టర్ ఎన్ కార్తిక్, ఎం నాగేంద్ర ఇన్వెస్టికేషన్స్‌గా వ్యవహరించారు. ఈ విధంగా మూడు రోజుల శిక్షణా కార్యక్రమం యొక్క ప్రారంభ ఉత్స వం ముగిసింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెట రీ మానం నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్, విభాగాధిపతి డాక్టర్ ఎన్ రమాదేవి, పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా చంద్రబాబు అడుగులు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు,గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖైతేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు.సోమవారం వేమూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో రాష్ట్రం అన్ని విధాల, అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు.ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని,అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ సకాలంలో పెన్షన్లు,ఒకటవ తేదీకి జీతాలు అందిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతున్నదన్నారు. రాజధాని అమరావతికి ప్రత్యేక రైలు మార్గం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలను రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నట్టు గుర్తు చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి దీపావళి నుంచి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని షాలెం రాజు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి పార్టీ ప్రతిష్ట పెంచాలని తెలియజేశారు.

## సోదరి నివేదిత సేవలు చిరస్మరణీయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సోదరి నివేదిత జయంతిని సోమవారం మండలంలోని ఐలవరం రామాలయంలో ఘనంగా నిర్వహించారు.ఆమె జయంతిని పురస్కరించు కొని భట్టిప్రోలు మండలం ఐలవరం పడమట వైపు రామా లయంలో బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశం కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐర్లాండ్ దేశంలో జన్మించిన మార్గరెట్ బెల్ వివేకానందుని బోధనలతో ఆకర్షితురాలై భారతదేశానికి తను వచ్చి,హిందూ ధర్మాన్ని స్వీకరించి నివేదితగా పేరు మార్చుకొన్నదన్నారు.కలకత్తాలోని మురికివాడాలలో బాల బాలికలకు శుచి, శుభ్రత నేర్పించి భారతదేశంలో మొట్టమొదటిసారిగా కలకత్తాలో 1898లో బాగ్ బజార్ లో బాలికలకు విద్య అవసరమని గుర్తించి మహిళా పాఠశాలను స్థాపించి పాఠశాలలో వందేమాతరం గీతాన్ని ప్రార్థనాగీతం గా మార్చి స్వాతంత్ర కోసం పాటుపడిన వ్యక్తిఅన్నారు.స్వయంగా చరకా వోడికి స్వదేశీ వస్తువుల అవసరాన్ని తెలిపిన వ్యక్తి,మహిళాభివృద్ధికి పాటుబడిన వ్యక్తి సోదరి నివేదిత అని కలకత్తాలో 1906 లో వచ్చిన వరదల్లో అనేక సేవలు అందించిన,సోదరి నివేదిత సేవలు చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మహిళా కన్వీనర్ కొసనం వాణి, భజన ప్రముఖ్ కౌతరపు సుబ్రహ్మణ్య ప్రసాద్,కౌతరపు విజయలక్ష్మి,సంగాబత్తుని వెంకటేశ్వర్లు,అవ్వారు నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ పదకం కొరకు బుకింగ్



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నేటి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ పథకం అమలు జరుగుతుందని బాపట్ల జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి,గ్యాస్ కనెక్షన్ అమలులో ఉన్న ప్రతి మహిళ గ్యాస్ బుకింగ్ చేసుకొనుట ఈరోజు నుండి ప్రారంబించవచ్చునని ఆయనన్నారు. ప్రతి ఇంటికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందే వరకు కూటమి ప్రభుత్వంలోని ప్రతి కార్యకర్త పని చేస్తారన్నారు.వచ్చే 2029 ఎలక్షన్స్ సమయంలో వైనాట్ 175 సీట్లను కూటమి కొట్టి,జగన్ రెడ్డి రాష్ట్రం విడిచి పరుగెత్తే వరకు జనసేన పార్టీలోని ప్రతి కార్యకర్త నిద్రించడని బాపట్ల జిల్లా జన సేన సీనియర్ నారాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో జరిగిన వరదలను అధిగమించి బాధితులను ఆదుకోవటంలో కూటమి ప్రభుత్వం ఎంతగానో శ్రమించిందన్నారు.గ్రామసీమల అభివృద్ధికి,పంచాయతీరాజ్‌శాఖ మాత్యులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఒకే రోజు రాష్ట్రంలో గ్రామసభలు నిర్వహించి, సమస్యలను తెలుసుకుని ఆ సమ స్యల పరిష్కారానికి నిధులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు.గత ఐదు సంవత్స రాలుగా గ్రామాలను పట్టించుకున్న వైసీపీ నాయకుడే లేడన్నారు. పంచాయతీ గ్రాంట్ లను కూడా ఇతర పథకాలకు మళ్లించడం జరిగిందని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. సమావేశంలో పలువురు జనసేన అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా అర్చక సేవా సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల కేంద్రంలో పెద్దింటమ్మ అమ్మవారి దేవస్థానంలో అదిశంకర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో అర్చక సేవా సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా నూతన అధ్యక్షునిగా నందివెలుగు శేషగిరిరావు ,ప్రధాన కార్యదర్శిగా బృందావనం గోపీచంద్, కోశాధికారిగా శ్రీనివాసుల రామ భార్గవ , సమన్వయకర్తగా మేడూరి శ్రీనివాసమూర్తి , ఇతర కార్యవర్గ సభ్యులను ఎంపిక చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బృందావనం శ్రీనుబాబు, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస బాబు ,అనంత చక్రవర్తి పరాశరం రమేష్, దిట్టకవీ లక్ష్మణా చార్యులు,యోగ నంద్ , వినుకొండ సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో నెలకొన్న అర్చక సమస్యలపై కూలంకుషంగా చర్చించారు.

## మాజీ ఎంపీపీకి నివాళు లర్పించిన ఎమ్మెల్యే



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం లో తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ పమిడి చిట్టెమ్మ పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతి రావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పమిడి భాస్కరరావు, నక్కల వెంకటస్వామి, తోట నారాయణ,షేక్ బాజి తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు అమలు చేయాలని ఎల్ఐసి ఏజెంట్స్ వినతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎల్ఐసి కార్యాలయం నందు ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ రెస్ట్ డే చేగుడి అంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు డిమాండ్లను అమలు చేయాలని కోరారు. క్లా బ్లాక్ క్లాజ్, పాలసీలపై జీఎస్టిని రద్దు చేయాలని, పాలసీలు పాత పద్ధతిలో కొనసాగించాలని, బోనస్ లు, ఏజెంట్ కమిషన్లు పెంచాలని, పాలసీదారులకు న్యాయం చేసి మెచ్యూరిటీ పెంచాలని కోరారు. డివిజనల్ నాయకుడు సురేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర రావు, ట్రెజరర్ దత్తాత్రేయులు, వైస్ ప్రెసిడెంట్ ఎం.వి రమేష్ కుమార్, జాన్ వెస్లీ, సయ్యద్ ఉస్మాన్, కంచర్ల సాల్మన్, గాజుల శంకర్రావు, సత్య ప్రసాద్, కొండలు, సత్యనారాయణ, బాపూజీ, సాంబయ్య, శాంత కుమారి, కొల్లా శ్రీనివాస రావు తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో సమస్య పరిష్కారం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో రహదారులపై నీరు నిలిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడంతో వచ్చిన సమాచారం మేరకు సోమవారం పంచాయితీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, మరియు ఉప సర్పంచ్ ఎం మార్కండేయులు, నిజాంపట్నం ఏకలవ్య విగ్రహం వద్ద ఉన్న సమస్య ప్రాంతాన్ని పరిశీలించి మూడు రహదారులు కలిసి ఉన్న రోడ్డును పగలగొట్టి మురగు నీరు పోయేందుకు తూములను నిర్మించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఐదు గ్రామాలను నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలి

## - 'స్పందన'లో కలెక్టర్ అన్సారియాకు వినతి-



ఒంగోలు, మేజర్‌న్యూస్: కనపర్తి గ్రామ పంచాయతీ నుండి ఐదు గ్రామాలతో నూతన పంచాయతీగా ఏర్పాటుచేయాలని కోరుతూ తోపు పాలెం, పల్లెపాలెం, గోవిందరాజుల పట్టపుపాలెం, మేకల సోమయ్యవారి పట్టపుపాలెం, మేకల సోమయ్య వారి పట్టపు పాలెం వాసులు సోమవారం ప్రకాశం భవనంలోని స్పందనలో అర్జీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. టి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 29 సంవత్సరాల నుండి కనపర్తి గ్రామ పంచాయితీ నుండి ఐదు గ్రామాలతో నూతన పంచాయతీ ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తున్నా ఇంత వరకు మా పోరాటానికి ప్రతిఫలం దొరకలేదన్నారు. ఈ గ్రామాల్లో వెనుకబడిన తరగతులు, మైనార్టీలను తీవ్రమైన అన్యాయానికి గురి చేసి ప్రజా సంక్షేమం, భవిష్యత్తు, సామాజిక న్యాయం, రాజకీయ ఎదుగుదల లేకుండా చేసి స్వార్ధ రాజకీయ కుటర్తో దాసరివారిపాలెం 687 జనాభా ఉన్న ఒక్క గ్రామానే నూతన పంచాయితీగా వైసిపి ప్రభుత్వంలో జీవో నం. 226ను విడుదల చేసిందన్నారు. మా నాలుగు గ్రామాలకు జరిగిన అన్యాయాన్ని 30.3.2021న ఆ జీవోను హైకోర్టు కొట్టివేసిందని కలెక్టర్‌కు వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్‌ను ఆలోచించి ఐదు గ్రామాలో నూతన పంచాయతీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమాలో ఐదు గ్రామాల ప్రజలు ఉన్నారు.

# నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి

### నగర ట్రాఫిక్ పోలీసులతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్‌ను సమర్ధవంతంగా అమలు చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశించారు. నగరంలోని ట్రాఫిక్‌ను సులభతరం చేసి, రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశంతో సోమవారం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి, పలు సూచనలు తెలియచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ఎండలో నిలబడి దుమ్ము, ధూళి లెక్కచేయకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎండ తీవ్రతలో కూడా తప్పనిసరిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, అత్యవసర కార్యకలాపాలు సాఫీగా సాగుటకు ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ట్రాఫిక్ సంబంధించిన కేసు వివరాలను ఎప్పటికప్పుడు రికార్డ్స్‌లో నమోదు చేయాలన్నారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించే వారితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారిని అవగాహన చేయించడంపై దృష్టి పెట్టాలని, స్కూల్ జోన్లు, హాస్పిటల్ జోన్లలో వాహనాలు వేగం తగ్గించడం, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం వంటి రోడ్డు భద్రతా నియమాలను పాటించేలాపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, వాహనాలను తనిఖీ చేయాలని, డ్రంకన్, డ్రైవ్ నిర్వహించాలని, రాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్ చేసే ఆకతాయిలపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కూడా నిరంతరం నగరంలో తిరుగుతూ ట్రాఫిక్ ను నియంత్రించాలని ఎస్పీ ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రజలకి మెరుగైన సేవలందించాలని సూచించారు. బాగా విధులు నిర్వహించిన సిబ్బందికి రివార్డ్స్ ప్రకటించారు. వాహనదారులు సిగ్నల్ వద్ద సహనం వహించి గ్రీన్ సిగ్నల్ ఉన్నప్పుడు మాత్రమే రోడ్డును దాటాలన్నారు. సిగ్నల్ జంప్ చేసి వేరే పక్క గ్రీన్ సిగ్నల్ ఉన్నవారికి ఇబ్బంది కలిగించకుండా బాధ్యతాయుతంగా ఉంటూ, సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ట్రాఫిక్ ఎస్సైలు కోటయ్య, నజీర్ బాషా, శ్రీనివాసరావు, మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య మద్యం షాపు తొలగించండి

### ఉప్పుగుండూరు మహిళల నిరసన, స్పందనలో ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో జనావాసాల మధ్యపెట్టిన మద్యంషాపు తొలగించాలని పలువురు మహిళలు డిమాండ్ చేశారు. ఈవిషయమై ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం ఉప్పుగుండూరుకు చెందిన మహిళలు నిరసన చేపట్టారు. ఈసందర్భంగా గ్రామ మహిళలు మిండాల అనంతలక్ష్మి, డి.రమాదేవి, పి.గాయత్రి మాట్లాడుతూ ఉప్పు గుండూరు గ్రామంలోని ఈదుమూడి బస్టాండ్ రహదారి కూడలి ప్రాంతంలో జనావాసాల మధ్య ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మద్యంషాపుల కేటాయింపులో పాలడుగు ఏడుకొండలు మద్యం షాపు నెంబర్ పికె 26 మంజూరైందన్నారు. ఆ షాపు పురుషోత్తమకాలనీ, ఎస్‌టి కాలనీ జనవాసాల మధ్య, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా బెల్లం సీతారామయ్య నివాసంలో ఏర్పాటు చేశారన్నారు. దీంతో నిరంతరం ఈ ప్రాంత ప్రజలకు అసౌకర్యంగా ఉందని, మద్యం షాపు ప్రాంతంలోని ప్రధాన రహదారిపై నిత్యం జిల్లా పరిషత్ హైస్కూలుకి వెళ్ళే విద్యార్థినులు, వాహనదారులు వెళుతుంటారన్నారు. మద్యం సేవించిన వారి ద్వారా నిత్యం సమస్యలు ఎదు ర్కోవలసి వస్తుందన్నారు. పరిసర ప్రాంతంలో జనావాసాలు ఉండటంతో ఈప్రాంతంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో రహదారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఈ మద్యం షాపును గ్రామా శివారులో ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. అనంతరం మీకోసం కార్యక్రమంలో ఉప్పు గుండూరు గ్రామస్తులు కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. స్పంది ంచిన కలెక్టర్ మద్యం షాపును జనావాసాలకు దూరంగా ఏర్పాటుచేయాలని ఎక్సైజ్ అధికారుల ను ఆదేశించారు. గ్రామస్తులు మిండాల ఏడు కొండలు, వై.వెంకట వెంకట శేషమ్మ, శేషగిరిరావు, విజయలక్ష్మి,అంజలి, కె.రవణమ్మ, జి.రాంబాబు, మహిళలు పాల్గొన్నారు.

# బాణ సంచా నిల్వ ఉంచినా, విక్రయించిన కఠిన చర్యలు:ఎస్ఐ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలో అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచినను, విక్రయించినను ఈ మేరకు కఠిన చర్యలు తీసుకోనున్నట్టు సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల. అజయ్ బాబు హెచ్చరించారు. సంతనూతలపాడు పోలీస్ స్టేషన్లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా టపాసులు తయారు చేసిన వారిపై చర్యలు తప్పవు అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా టపాసులు నిల్వ ఉంచరాదని ఎస్సై అజయ్ బాబు పేర్కొన్నారు. చట్ట పరంగా లైసెన్సులు కలిగి ఉన్న వారి ప్రభుత్వా నిబంధనలకు లోబడి దూర ప్రాంతంలో ప్రత్యేక దుకాణం ద్వారా ఈ టపాసులను విక్రయించాలన్నారు. పర్మిషన్ లేకుండా సంతనూతలపాడు మండలంలో ఎవరైనా టపాసులు నిల్వ ఉంచితే వారి సమాచారాన్ని పోలీసులకు తెలపగలరని వారి అడ్రస్సు గోప్యంగా ఉంచుతామన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి



పొదిలి, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కోసం నిధులు కేటాయించాలని నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం తహ సిల్దార్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. 1996లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో ఇప్పటికి 30 సంవత్సరాలు అయినప్పటికీ బాధితులకు పరిహారం పూర్తి స్థాయిలో అందలేదని, ప్రాజెక్ట్ పూర్తికి 2000 వేల కోట్లు నిధులు విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపి మండల కార్యదర్శి వెంకట రత్నం, సిపిఐ నాయకులు జూపల్లి కోటేశ్వరావు, అంజిరెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

**కొనకనమిట్లలో...**

కొనకనమిట్ల మండల సమితి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం తహసిల్దార్ సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రాజెక్టు పరిధిలోని 7500 మంది నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీని ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టు కెనాల్ పనులను పూర్తి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరావు, ఏపీ రైతు సంఘం కార్యదర్శి పి కొండయ్య, నాయకులు సిహెచ్ సిద్దయ్య, వి వెంకట రెడ్డి, మాల కొండయ్య,తిరుపతయ్య,కిష్టయ్య ఎస్.వెంకటేశ్వర్లు, పి పిచ్చయ్యతదితరులు పాల్గొన్నారు.

# మునగపాడులో బెల్ట్ షాప్ పై దాడి

### అక్రమ మద్యాన్ని పట్టుకున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని మునగపాడులో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న మద్యం బెల్ట్ దుకాణం పై పొదిలి ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ సోమవారం దాడి చేసింది. నూతన మద్యం దుకాణాలు ప్రారంభమైన తర్వాత ఈ దాడి నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ అరుణ కుమారి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లదించారు. కొనకనమిట్ల మండలం మునగపాడు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ పై దాడి చేసి కే.ఎరారెడ్డి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొన్నమన్నారు. అక్రమంగా విక్రయిస్తున్న 152 మద్యం క్వార్టర్ బాటిలను స్వాధీనం చేసుకున్నమన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయలు

ముండ్లమూరు, మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వాహనం డికోని ఒకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. చీమకుర్తికి చెందిన కొనికి హరీష్ ముండ్లమూరులో ఉంటు నాయుడుపాలెంలో పొలం సాగు చేస్తున్నాడు. అందులో భాగంగా పొలంకు వెళుతుండగా బాలరామ్ నగర్ వద్ద గుర్తు తెలియని వాహనం అతని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రుని అద్దంకి ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు.



# విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి






కొండపి, మేజర్‌న్యూస్: విద్యార్థులు భవిష్యత్తులో సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కోరారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం నిర్వహించిన మూడు జిల్లాల సైన్స్ ఫెర్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సంచలన మార్పులతో పాటు సాంకేతికతను, ఆధునికతను మెరుగుపరుస్తూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్, స్కిల్ డెవలప్మెంట్ మీద ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకొని తమ ఫలితాలు సాధించాలని కోరారు. కళాశాలలో కావలసిన మౌలిక వసతులతో దామచర్ల కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులందరూ ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణం లో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సత్య ఆకాంక్షించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు దామచర్ల సత్యకు ఘన స్వాగతం పలికారు. కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సత్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మూడు జిల్లాల విద్యార్థులు సైన్స్ ఫెర్ లో ఏర్పాటుచేసిన నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామ య్య చౌదరి, వసంత రాయుడు, నారాయణస్వామి, నర సారెడ్డి, కృష్ణారెడ్డి, గంగాధర్, సిఐ సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికీ మేలు చేసే దేముడు యేసు ప్రభు: ఎమ్మెల్యే నరేంద్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పునాదిరాయి ప్రతిష్టాపన కార్యక్రమము సెంటినరీ బాప్టిస్ట్ సీయోను దేవాలయము(సిబిజెడ్‌చర్చికాంపౌండ) నందు సంఘ కార్యదర్శి జొన్నలగడ్డ క్రిస్టఫర్ ఆధ్వర్యంలో పునాదిరాయి ప్రతిష్టాపన కార్యక్రమము సోమవారము శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పునాదిరాయి వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు అందరికీ మేలు చేసే దేవుడు అని కొనియాడుతూ కట్టబడే కమ్యూనిటీ హాలును సరియైన రీతిలో నిర్మించి భక్తులు శుభ కార్యక్రమలు జరిపించు కోవాలని, ఈ నిర్మాణంను బాపట్ల పట్టణంలో క్రైస్తవులందరికీ ఉపయోగపడేలా ఉండాలని, భక్తులందరూ దీనిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్. రాజశేఖర్ బాబు, పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ వేమవరపు విజయ్ కుమార్, రిటైర్డ్ ఆర్ ఐ ఓ ఎన్. పుష్పరాజు, రిటైర్డ్ రిజిస్టార్ ఎస్. బాలస్వామి, స్థానిక సంఘ కాపరి రె వ. ఎం. పవిత్ర కుమార్, టి. ప్రేమ్చంద్, జె ఎస్. హార్బర్ట్, ఆర్. ప్రసన్నకుమార్, రేవ. డి.ఎం రాహుల్ దేవ్, రేవా. కే. జె సుభాకర్, చిన్న నాగయ్య, దేవా, డి.సుకన్యా దేవి, కమల లత, సిహెచ్ జాస్మిన్, రత్న, డేనియల్, సంఘస్తులు పాల్గొన్నారు.

# బాధ్యతగా విధులు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్




బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ లో ఒప్పంద, పొరు గు సేవల పద్ధతిలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లకు జిల్లా కలెక్టర్ నియామక పత్రాలను సోమవారం అందించారు. కేజీబీవీ చీరాలలో సి ఆర్ టి ఫిజిక్స్ టీచర్ గా ఎంపికైన తాళ్లూరి సౌజన్య, కేజీబీవీ బల్లికురవలో అకౌంటెంట్ గా ఎంపికైన నల్లగుండ్ల స్వాతి, చీరాల ఏపీ మోడల్ స్కూల్‌లో పార్ట్ టైమ్ టీచర్ గా ఎంపికైన రవి భవాని కి కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కేవలం ప్రతి భ ఆధారంగా ఎంపికైన వారిని కలెక్టర్ అభినందించి నియామక పత్రాలను అందిం చారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఏపీసి లక్ష్మీకుమారి పాల్గొ న్నారు. రేపల్లె మండలానికి చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు ఒక కేసు నిమిత్తం పోలీస్ స్టేషన్‌లోని లాకప్‌లో ఉండగానే 2015లో మృతి చెందారు. ఈ విషయంపై మృతుడి తల్లిదం డ్రులు యార్లగడ్డ సుబ్బారావు, వెంకటేశ్వరమ్మ లు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించి న్యాయం చేయా లని కోరారు. స్పందించిన ఢిల్లీలోని ఎన్ హెచ్ ఆర్ సి బాధిత కుటుంబానికి రూ.ఐదు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు రూ.అ యిదు లక్షల నగదును మృతుడు తల్లిదండ్రులకు చెక్క రూపంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కలెక్టరే ట్ విభాగం పర్యవే క్షకులు సీతారత్నం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని ఆన్ లైన్‌లో నమోదు చేయాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పీజీఆర్ఎస్ లో వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను వినతి పత్రాల ద్వారా విన్నవించారు. పీజీఆర్ఎస్ లో 148 అర్జీలు నమోదయ్యాయి. పీజీఆర్ఎస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆన్ లైన్ లో వచ్చిన ప్రతి అర్జీని నిక్షిప్తం చేయాలన్నారు. మంత్రులు, శాసనసభ్యులకు వచ్చిన అర్జీలను సైతం ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. జిల్లాలోని ఎస్టీలందరికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 31వ తేదీన దీపావళి పండుగ నేపథ్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి అవసరతను బట్టి ముందస్తుగానే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలన్నారు. ఒకటో తేదీన ఉదయం ఐదున్నర గంటలకి లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది పింఛన్ నగదు పంపిణీ చేయాలన్నారు. అక్రమాలు జరగకుండా మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు బాధ్యత వహించాలన్నారు. యువతలో నైపుణ్యాల గణన సర్వే ప్రక్రియ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభించాలన్నారు. ఇందుకోసం ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున సచివాలయాల సిబ్బందిని ఎంపిక చేసి పంపాలన్నారు. సర్వే చేసే సచివాలయాల సిబ్బందికి ఈనెల 30వ తేదీన శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.

# గ్రామ సీమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రూ 70 లక్షలతో చౌల్ట్రీ పునర్నిర్మాణం
- శాసనసభ్యులు ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గ్రామ సీమల అభివృద్ధికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో గల లోకల్ ఫండ్ చౌల్ట్రీ భవన పునర్నిర్మాణ పనులకు శాసనసభ్యులు ఆనందబాబు భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు(చినబాబు)అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ సర్వ శ్రేయోనిధి నుండి రూ 7 లక్షల నిధులు సమకూర్చగా ప్రభుత్వం రూ 63 లక్షలు విడుదల చేసి మొత్తం రూ 70 లక్షలతో చౌల్ట్రీ భవన పునర్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ షాల్ట్రి నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు, బాటసారులకు,వలస లు వచ్చేవారికి చేతివృత్తుల వారికి, గ్రామంలో గాని చుట్టుపక్కల గాని ఎవరికైనా, తాత్కాలింగా నిలువనీడలేని వారికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.వెల్లటూరు గ్రామ అభివృద్ధికి మరో రూ 30 లక్షల ప్రభుత్వ నిధులతో గ్రామంలో సిసి రోడ్లనిర్మాణాలు జరుగుతాయన్నారు.గడచిన ఐదు సంవత్సరాలలో ఏ గ్రామంలో కూడా ఎటువంటి అభివృద్ధి కానరాలేదన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కు ఈనెల 29 నుండి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ముందుగా దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి దీవి వెంకటప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఆనందబాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చౌల్ట్రీ నిర్మాణ శిలాఫలకాన్ని ఆనందబాబు ప్రారంభించారు. అనంతరం భవన నిర్మాణ స్థలంలో భూమి పూజ నిర్వహించి,శంకుస్థాపన గావించారు.పూజా కార్యక్రమాలను కౌతా రాజేష్ శర్మ,కూరపాటి సుధాకర్ శర్మలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దారు ఎం శ్రీనివాసరావు,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్ వి రమణ,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,మండల టిడిపి కన్వీనర్ వాకా ఆనంద శేషు బాబు,వెల్లటూరు ఎంపీటీసీ వాకా వెంకట నారాయణ, మట్టా శ్రీనివాసరావు,గ్రామ ప్రముఖులు, నియోజవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఆటలలోనూ ప్రావీణ్యత సాధించాలి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్ననాటి నుండి విద్యతోపాటు ఆటలలో కూడా ప్రావీణ్యత సాధించాలని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం,యడ్లపల్లి గ్రామంలో 68 వ స్టేట్ లెవెల్, అండర్-17 బాల,బాలికల రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ ను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆనందంగా మాట్లాడుతూ విద్యతోపాటు ఆటలలో కూడా ప్రావీణ్యం పొంది పోటీలలో విజేతలయి ప్రశంసా పత్రాలు పొంది ఉంటే రానున్న ముందు రోజుల్లో ఆ సర్టిఫికెట్లు ఉద్యోగ ఇంటర్వ్యూ సమయాలలో ఉపయోగపడతాయన్నారు.అదేవిధంగా చెస్ ఆట మెదడుకు పదును పెడుతుందన్నారు.ప్రతి విద్యార్థి ప్రతి ఆటలో మెలు కువలు తెలుసుకొని, ప్రావీణ్యత పొందాలన్నారు. రాష్ట్ర స్థాయిలో పలు పాఠశాలల నుండి విద్యార్థులు, ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ హైదరాబాద్ క్యాంపస్ సందర్శన




మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ హైదరాబాద్ క్యాంపస్ సందర్శించిన డా.కందుల గౌతమ్ నాగిరెడ్డి, ప్రొఫెసర్ డా.చందన్ చౌదరితో కలిసి అక్కడి చర్చా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడి బోధనా పద్ధతులు, విద్యార్థులతో కలిసి అవగాహనా కార్యక్రమంలో పాల్గొని, దేశ విదేశాల్లో ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ విద్యార్థులు ప్రపంచ అగ్రగామి సంస్థల్లో డైరెక్టర్లుగా, సీఈఓ లుగా రాణిస్తున్నారని, ప్రపంచలోనే అత్యున్నతమైన అద్భుతమైన మానెజ్మెంట్ కాలేజి స్థాపనకు కృషి చేసిన నారా చంద్రబాబు దార్శనికత ఇప్పుడు మన రాష్ట్రానికి అవసరం అని తెలియజేశారు. 260 ఎకరాల సువిశాల క్యాంపస్ నందు ప్రొఫెసర్ డా.చందన్ చౌదరితో ఉన్న సాన్నిహిత్యంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ నందు ఇంటరాక్టివ్ కర్తక్రమాల్లో పాల్గొన్నారు. డా.చందన్ చౌదరి ప్రొఫెసర్ అఫ్ ఆపరేషన్స్ మానే జ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (ప్రాక్టీస్) ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ ముంజల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్, పుం జ్ లోయ్డ్ ఇన్స్టిట్యూట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ మానేజ్మెంట్ ప్రొఫెసర్ చందన్ చౌదరి, ఐఐఎం ముంబై సంస్థలో డీన్‌గా, రీసెర్చ్ చైర్మన్‌గా పని చేసిన అనుభవం కలిగిన నిపుణులు గతంలో పలు విదేశీ సంస్థల్లో సీఈఓగా, మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేశారన్నారు.

# నేడు ముగ్గురు మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏరువా మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షా పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి రేపు పశ్చిమ ప్రాంత జల వారధి పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ను జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామనాయుడు సందర్శిస్తారని, అదేవిధంగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కార్పొరేషన్ల చైర్మన్‌లు, ఎమ్మెల్యేలు, ఇంచార్జ్‌లు, అధికారులు పాల్గొంటారని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న కీలకమైన వెలిగొ ండ ప్రాజెక్టు వద్దకు మంగళవారం ముగ్గురు మంత్రులు రానున్నారు. జనవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామ నాయుడు. నేతృత్వంలో జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టపాటి రవికుమార్ ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, మైనార్టీ జిల్లా నాయకులు ఎస్కే మాబు, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, కర్రేవుల రాజేంద్ర, గాలి తాతిరెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, బోళ్ల బాలకృష్ణారెడ్డి, వెంగల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకై 2000 కోట్లు తక్షణమే నిధులు విడుదల చేయాలని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ బాబు డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దొనకొండ తాసిల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరిగి 30 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పూర్తి కాకపోవడం పాలకులకు జిల్లా మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం తుది దశకు చేరిందని వెంటనే 2000 కోట్లు నిధులు కేటాయించి, ప్రాజెక్ట్ బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి ముంపు గ్రామాలను ఖాళీ చేయించి ప్రాజెక్టులో నీరు నింపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల సిపిఐ కార్యదర్శి గురుమూర్తి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, సిపిఐ దర్శన్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కూరేటి బాలయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామాంజి, సిపిఐ దొనకొండ నాయకులు బి.మరియదాసు, సిహెచ్ లక్ష్మీదేవి, ఏసు, కందుల పెద్ద బాలయ్య, బెజవాడ ముసలయ్య, పదరా పెద్ద వెంకటయ్య, బెజవాడ అంకయ్య, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తర్లుపాడులో...**

మండల కేంద్రమైన తర్లపాడులోని స్థానిక మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయంలో తర్లుపాడు మండల సమితి సిపిఐ నాయకులు, అందే నాసరయ్యల ఆధ్వర్యంలో శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సిపిఐ నాయకులు వీరయ్య, పివి కొండయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

**కనిగిరిలో...**

ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వరసాప్రదాయని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్‌ను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు అన్నారు. సోమవారం కనిగిరి ఆర్డిఓ శివ శేషవర్ధన్ రెడ్డికు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు యస్.డి. యాసిన్, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, దళిత హక్కుల పోరాటసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, జి.రమణయ్య, షరీఫ్, తిరుపాలు, మీరావలి, బాలకోటయ్య, జి.రమణయ్య, అంకమ్మ, అంజమ్మ, ఇఫ్రాజ్, సురేష్, అమృల్లా ఉన్నారు.

**పుల్లలచెరువులో...**

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తికి మరియు నిర్వాసితుల ఆర్ఆర్ ప్యాకేజీ పరిష్కారానికి ఈ బడ్జెట్లోనే 2000 కోట్ల నిధులు మంజూరు చేయాలని, ప్రాజెక్టు నిఖర జలాలు కేటాయించాలని సిపిఐ నాయకులు గురునాధం సోమవారం తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం కోసం తక్షణం ప్రాజెక్టుకు 2000 కోట్ల నిధులు కేటాయించి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం..అంతేకాక గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం చేయడం ద్వారా కృష్ణానది నుండి కృష్ణా డెల్టాకు రావలసిన 80 టి.యం.సి.ల నికర జలాలను శ్రీశైలం రిజర్వాయరులోనే నిల్వ చేసి, వెనుకబడిన ప్రకాశం, రాయలసీమ జిల్లాలకు నిఖర జలాలు కేటాయిస్తూ రాష్ట్ర జి.ఓ. తీసుకొచ్చేందుకు తగు చర్యలు చేపట్టలని డిమాండ్ చేశారు.



# హైదరాబాదులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన డా. మద్దాళి

చీమకుర్తి, మేజరన్యూస్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవ ఫౌండేషన్ మరియు శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మద్దాలి మాధవరావు మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిశారు. గత 25 సంవత్సరాలుగా డా.మద్దాళి మాధవరావు తాను చేస్తున్న కార్యక్రమాలు తనకు వచ్చిన పురస్కారాల గురించి ఆయనకు వివరించారు సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డా.మద్దాళి మాధవరావు చేసిన సేవా కార్యక్రమాల గుర్తించి విని అభినందించడమే కాకుండా శాలువాతో డా. మద్దాళి మాధవరావును ఘనంగా సన్మానించారు. మద్దాలి మాధవరావు తాను చేసిన సేవా కార్యక్రమాల ఫైల్‌ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అందజేశారు. ఆయన వెంట నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్. లిటిల్ చాంప్స్ అకాడేము సెక్రెటరీ బుచ్చి స్వర రావు.. సామజికవేత్త ప్రశాంతి. తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి డా.మద్దాళి ని సన్మానించడంతో ఆయనకు పలువురు పట్టణ ప్రముఖులు, కళా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సాహిత్య సంస్థలు, బ్రాహ్మణ సేవా సంఘాల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# రైతులకు విరివిగా బ్యాంకు రుణాలను అందజేస్తాం

## కెనరా బ్యాంక్ మేనేజర్ వి.శ్రీధర్ బాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: కెనరా బ్యాంకు ద్వారా రైతులకు విరివిగా రుణాలు అందజేస్తామని కెనరా బ్యాంక్ మేనేజర్ వి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మద్దిపాడు కెనరా బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ రీజినల్ శాఖ ఉద్యోగి జి.అనూష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ వి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ కెనరా బ్యాంకు ద్వారా పరిశ్రమలకు రుణాలు తక్కువ వడ్డీకి ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు 10 లక్షల రూపాయలు రుణం అందజేయనున్నట్లు తెలిపారు. మండవ గోవిందరాజులు మాట్లాడుతూ కెనరా బ్యాంకులో లాకర్ సౌకర్యం ఖాతా దారులు కల్పించాలని తెలిపారు. బంగారుపై రుణాలు కోటి రూపాయలు వరకు అందిస్తామన్నారు. పొగాకు రైతులకు వ్యవసాయంపై రుణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కెనరా బ్యాంక్ రీజనల్ శాఖ ఉద్యోగి శోభ మాట్లాడుతూ ఖాతాదారులు కెనరా బ్యాంకు రుణాలు ద్వారా మరింత అభివృద్ధి చెంది జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీరామ్ మూర్తి గంట శ్రీనివాసరావు, ఖాతా దారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులకు సత్వర చర్యలు: ఎస్పీ

## - జిల్లా పోలీసు 'మీకోసం'కు 71 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 71 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, జాబ్ మోసాలు, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను ఇచ్చారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన డిఆర్వోను కలిసిన బిళ్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన రెవెన్యూ అధికారి ఓబులేసును మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రకాశం భవనంలోని ఆయన కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. డిఆర్వోను కలిసిన వారిలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటరావు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బి.సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు ఉన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నసంతర్పణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు పాత సిండికేట్ బ్యాంక్ భవనంలో అయ్యప్ప, శివస్వాములు, భవాని స్వాములకు సోమవారం అయ్యప్ప స్వామి బృందం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని 41రోజు కొనసాగుతుందని కమిటీ తెలిపారు. అయ్యప్ప స్వాములు, శివస్వాములు, భవాని స్వాములు పాల్గొని జయప్రదం చేయాలనికమిటీ కోరారు.

# సామాజిక న్యాయం చంద్రబాబుతోనే సాధ్యం : పేరుపోగు వెంకటేశ్వరరావు

## ఒంగోలుకు చేరిన మాదిగల కృతజ్ఞత యాత్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సామాజిక న్యాయం పక్షాన నిలబడి ఎస్సీ వర్గీకరణ చంద్రబాబు చేయబట్టే మాదిగ ఉపకులాలకు 25 వేల ఉద్యోగాలు గతంలో వచ్చాయని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. ఒంగోలు నగరంలోని కలక్టరేట్ వద్ద గల అంబేద్కర్ సర్కిల్లో ఎస్సీ వర్గీకరణ చేసేది చంద్రబాబు అని అందుకు కృతజ్ఞత యాత్ర చేపట్టారు. కృతజ్ఞత యాత్ర ఒంగోలు రాక సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు యాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేస్తామని మాదిగలకు భరోసా ఇవ్వటమే కాకుండా ఎన్నడూ లేని విధంగా మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతనీయులమని అన్నారు. ఆగస్టు 16 నుండి హిందూపురం నుండి బయలుదేరిన కృతజ్ఞత యాత్ర ఇచ్చాపురం చేరుకుంటుందని అందులో భాగంగా ఒంగోలుకు రావడం జరిగిందని అన్నారు. ఆగస్టు ఒకటో తేదీన సుప్రీం న్యాయస్థానం ఇచ్చిన తీర్పు భారతదేశ సామాజిక ఉద్యమాల చరిత్రలోనే గొప్ప తీర్పు అని




ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు చెరుకూరి కిరణ్, కొండయ్య, సుధాకర్, జాలరాజు, బక్కా తిరుములరావు, జయరావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు దీపావళి కానుకగా బోనస్ అందజేత



రేపల్లే, మేజర్‌న్యూస్: చేనేత కార్మికుల ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. సోమవారం రేపల్లె పట్టణంలోని 17వార్డులో ఇసుకపల్లి చేనేత సహకార సంఘం నందు 170 మంది చేనేత కార్మికులకు దీపావళి కానుకగా లక్ష రూపాయలు పైగా బోనను అందజేశారు. చేనేత వస్త్రాల ఉత్పత్తుల్లో బోనస్ పంపిణీలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఇసుకపల్లి చేనేత సొసైటీ అగ్రగా మిగా ముందంజలో ఉండటం అభినందనీయం అన్నా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దివి రాంబా బు, 17వ వార్డు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, సొసైటీ మాజీ అధ్యక్షులు కె.వి నాంచారరావు, మేనేజర్ కే శోభన్ బాబు, సొసైటీ ఉద్యోగులు, సిబ్బంది నేత కార్మికులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ కారణంగా ఫర్నిచర్ ఫర్నిచర్ దగ్ధం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గృహము లోని బట్టలు, ఫర్నిచర్ దగ్ధమయ్యాయని గ్రామస్తులు తెలిపారు. వీఆర్వో ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మండల కేంద్రమైన నిజాంపట్నం ఇస్లాం పేటలో షేక్ చాం దినికి చెందిన ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా నిప్పు అంటుకొని ఖరీదైన పట్టు చీరలు, మిషన్ కాలి పోయాయి. ఈమె వృత్తి కుట్టు మిషన్‌తో బట్టలు కుట్టు కుంటూ కుటుం బాన్ని పోషిస్తుంది నిరుపేదరాలు ఈ క్రమంలో ఆమెకు ఖరీదైన చీరలు మరియు దుస్తులు కుట్టమని తమకు ఖాతాదారులు ఇవ్వటంతో ప్రమాద వశాత్తో షార్ట్ సర్క్యూ ట్ కారణంగా చీరలు, మరియు కుట్టు మిషన్ తో సహా కాళీ బూడిదయ్యాయి. నిజాం పట్నానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు షేక్ ఖాదర్ బాబు, మరియు ముస్లిం పెద్దలు కలిసి సంగటి స్థలాన్ని పరిశీలించి జరిగిన సంఘటన గురించి ఆరా తీయగా సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగిందన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం తనిఖీ చేశారు. అన్నా క్యాంటీన్‌లో ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడి అన్నం, కూరలు రుచికరంగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్‌కు భోజనానికి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.94,974లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 94,974 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు.ఈసందర్భంగా పూజాటికెట్లు ద్వారా 46,890 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 22,620 శాశ్వత అన్నదాన పథకానికి 22,464 ఇతర విరాళాలు 3,000 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా శాశ్వత అన్నదాన పథకానికి బేస్తవారిపేట వాస్తవ్యులు దొడ్డి వెంకట రమణారెడ్డి కుమారుడు దొడ్డి నవదీప్ రెడ్డి 10,116 రూపాయలు ఇచ్చినట్లు ఇఓ జి.నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది,దాతలు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు మంజూరు చేయాలి



రాచర్ల, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తికి .నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ద్వారా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి, ఈ బడ్జెట్ లోనే రెండువేల కోట్లు నిధులు మంజూరు చేయాలని, ప్రాజెక్టు పూర్తి చేసి సాగనీరు, తాగునీరు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో రాచర్ల, గిద్దలూరు, కొమరోలు, మండలాల తహసీల్దారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా కడప, ప్రకాశం, నెల్లూరు, మూడు జిల్లాల రైతాంగానికి ప్రజలకు తాగునీరు సాగునీరు అందుతుందని ముఖ్యంగా కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ నీళ్లు తాగడం ద్వారా అనేక అనారోగ్య పరిస్థితుల్లో ప్రజలు, అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని మంచినీరు అందుతుందని ప్రజలు ఆశాజనకంగా ఉన్నారని, అలాగే అక్కడ నిర్వాసిత గ్రామాలు ప్రజలు ఎలాంటి మౌలికవసతులు లేక పిల్లలను చదివించుకునేందుకు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని, మూడు జిల్లాలకి మంచినీటి సౌకర్యం ప్రాజెక్టు పూర్తి అవ్వడం ద్వారా వెనకబడిన ప్రకాశం నెల్లూరు, కడప జిల్లాల రైతాంగానికి సాగునీటి సౌకర్యం ఉంటుందని, అన్ని విషయాలు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళగా, వెలుగొండ ప్రాజెక్టు సందర్శించి సాధ్యమైనంత త్వరలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తాం హామీ ఇవ్వడం జరిగిందని హామీలో భాగంగానే రేపు వెలుగొండ ప్రాజెక్టు సందర్శన మంత్రి వస్తున్నారని, మొదటి బడ్జెట్లోనే 2000

## పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ



రేపల్లే, మేజర్‌న్యూస్: పాల దిగుబడి ఉత్పత్తులలో ఇసుకపల్లి పాలకేంద్రం జిల్లాలోని అగ్రగామిగా ఉండటం అభినందనీయం అని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. సోమవారం రేపల్లె ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సభ్యులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు అందిస్తున్న తోడ్పాటుతో పాల కేంద్రం అభివృద్ధి చెందుతున్నదని, రైతులు అందిస్తున్న సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని కోరారు.రేపల్లె ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు ముత్తవరపు స్వతంత్ర తేజ్ కుమార్ మాట్లాడుతూ పాల దిగుబడి ఉత్పత్తులలో ఇసుకపల్లి పాలకేంద్రం జిల్లాలోని అగ్రగామిగా ఉందని రైతులు అందిస్తున్న తోడ్పాటుతో పాల కేంద్రం అభివృద్ధి చెందుతున్నదని, రైతులు అందిస్తున్న సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని కోరారు. ప్రతి ఏడాది రెండు మూడు పర్యాయములు ఉత్పత్తిదారులకు బోనస్ ప్రోత్సాహ క.బహుమతులు రైతులకు కావలసిన దానా వంటి సౌకర్యాలు సకాలంలో అందిస్తూ పాల కేంద్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం 140 మంది రైతులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం కార్యదర్శి ఏ వీరశంకర్, డైరెక్టర్లు కోటపాటి ప్రవీణ్, గుమ్మడి కోటేశ్వరరావు, గుత్తికొండ ధనుంజయరావు, గోగినేని రమేష్ బాబు, కెవి సాంబశివరావు, ఏ శ్రీనివాసరావు, కె శాంతి కుమారి, వెంకటేశ్వరమ్మ,ఎం పుష్పలత, కే నాంచారరావు, రైతులు పాలకేంద్ర సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## కెనరాబ్యాంకు సేవలను ఖాతాదారులు ఉపయోగించుకోవాలి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక కృషిచేస్తున్నట్లు ఖాతాదా రులు బ్యాంకు సేవలను ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కెనరాబ్యాంకు ఒంగోలు డివిజన్ మేనేజర్ రాఘవేంద్ర అన్నారు.సోమవారం సిఎస్ పురంలోని కెనరాబ్యాంకు ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఖాతాదారులను బ్యాంక్ సిబ్బంది అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డియం మాట్లాడుతూ కెనరాబ్యాంకు ఖాతాదారులకు ఇబ్బం దులు లేకుండా లావాదేవీలు జరుపుకునే విధంగా నూతనం గా డబ్బులు డిపాజిట్ మరియు డబ్బులు తీసుకునే విధంగా ఏటియం అందుబాటులో ఉంచినట్లు ప్రజలకు అర్థమ య్యేలా సిబ్బందిని ఉంచుతామని బ్యాంక్ మరింత అభి వృద్ధి చెందడానికి ఖాతాదారులు సహకరించాలని బ్యాంకు నందు తీసుకున్న ఋణాలు సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించడం తమభాద్యత అని అన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు డియం రాఘవేంద్ర, స్థానిక బ్రాంచి చీఫ్ మేనేజర్ సంజయకుమార్ పసాయత్, బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద నివసిస్తున్న పేద విద్యార్థులకు చీరాల నియో జకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా సోమవారం బాబు జాబు జీవన్ రావు చైర్ పరిశోధకులు తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో విద్యా ర్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగి ంది. ఈ సందర్భంగా తేళ్ల రాంబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి తనయుడు కరణం వెంకటేష్ బాబు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలన కోరారు. అలాగే చీరాల నియోజకవర్గంలోని ఎంతోమంది పేద విద్యా ర్థులకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటూ వాళ్ళ హృద యాలలో గొప్ప వ్యక్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి కరణం వెంకటేష్ బాబు అని అన్నారు. చీరాల నియోజకవర్గంలోని ప్రజలందరూ రాబోయే రోజుల్లో చీరాల ప్రాంతానికి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ బాబుని గెలిపించుకోవాల్సిన బాధ్యతఉందన్నారు. 40 సం వత్సరాల రాజకీయ ప్రస్తావనంలో ఎంతోమందికి ఉద్యో గా లు గాని వ్యవసాయ రంగంలో గాని పేద ప్రజల పక్షాన నిల బడిన గొప్ప వ్యక్తి కరణం బలరామకృష్ణమూర్తి తనయుడు వెంకటేష్ బాబు అని అన్నారు.

## మద్యం షాప్‌పై జిల్లా ఎక్సైంజ్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో మసీదు ప్రక్కన ఏర్పాటు చేస్తున్న మద్యం షాపును నిలిపివేయాలని ప్రకాశం జిల్లా ఎక్సైంజ్ డిప్యూటీ కమిష నర్‌కు దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు జిలాని వినతి పత్రం అందజేశారు. 200 మంది ముస్లిం కుటుంబాల సమా జు చేసుకుంటూ, ముస్లిం మహిళలు సమాజ్ చదువుకు ంటున్న ఏరియాలో మద్యం షాపు పెట్టడంతో చాల ఇబ్బందులు తలెత్తుతాయాన్నారు. జిలానిబేగ్, అబ్దుల్ ఖాదర్, రవిశంకర్ ఉన్నారు.

## పదవీ విరమణలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న అనంత లక్ష్మి పదవీ విరమణ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని వారి దంపతులకు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశా రు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వలీమాలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్లపల్లె గ్రామంలో పటాన్ హుస్సేన్ ఖాన్ కుమారుడు చి.నాయబ్ రసూల్ ఖాన్ వలీమా కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు తర్లుపాడు విద్యార్థి ఎంపిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి జి అజయ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ 3కి.మీ ఈవెంట్ నందు శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రకాశం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇటీవల కందుకూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపా ధ్యాయులు ముత్తుజు సుధాకర్ తెలిపారు. అజయ్‌ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చల్లా చెంచయ్య నాయుడును పాఠశాల సిబ్బం ది, ప్రధానోపాధ్యాయు లు అభినందించారు.

## పెన్షన్లు ఒకటో తేదీన అందేలా చూడాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయము నందు పె న్షన్లు ఒకటో తేదీన కార్యదర్శులు అందరూ పంపిణీ చేయాలన్నారు. ఆర్టీఏ గురించి పలు సమస్యల గురించి వివరించడం జరిగింది. కార్యక్రమానికి ఈఆర్డిఓ శ్రీనివా సరావు మండల అధికారి ఎంపీడీ వో ఎం. రాజేష్, సచివాలయం పాల్గొనడం జరిగింది.

# దాతల సహాయంతో కొండమంజులూరు హైస్కూల్‌కు బస్సు సౌకర్యం





పంగులూరు, మేజర్‌న్యూస్: కొండమంజులూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థుల రవాణాకు దాతల సహాయంతో ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ నాయకులు చింతల సహదేవుడు అన్నారు. మండలంలోని కొండమంజులూరులో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమీప గ్రామాలైన బైట మంజులూరు, నార్నె వారిపాలెం, కోటపాడు గ్రామాల నుంచి సెకండరీ విద్య కోసం వచ్చే 150మంది బాలబాలికల కు అత్యుత్తమ రవాణా సౌకర్యం కల్పించే నిమిత్తం, కొండమంజులూరు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బొప్పూడి నాగేశ్వరరావు వారి తల్లి బొప్పూడి వనజాక్షమ్మ జ్ఞాపకార్థం పది లక్షల రూపాయలకు పైగా వెచ్చించి ఒక బస్సును ఏర్పాటుచేశారు. సోమవారం హైస్కూల్ ప్రాంగణంలో బస్సు సౌకర్యాన్ని బొప్పూడి నాగేశ్వరరావు తండ్రి సంజీవ రాయుడు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. బస్సును గ్రామ పెద్దలు చింతల సహదేవుడు ప్రారంభించారు. ఈ సౌకర్యం ద్వారా బాలబాలికలకు అత్యుత్తమరవాణా, పాఠశాలకు వచ్చే విద్యార్థులు సంఖ్య పెరగడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇమ్మడిశెట్టి అనిత అన్నారు. బస్సు ధాత బొప్పూడి నాగేశ్వరరావుకు, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామపెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. బస్సు బాల బాలికలకు అన్ని సమయాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోటపాడు, నార్నెవారిపాలెం, బైట మంజులూరు గ్రామాలబాలబాలికల తల్లి దండ్రులు కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గోలి సంధ్యారాణి, వైస్ చైర్మన్ రావుల నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం-2 నూతన కార్యవర్గం ఎంపిక



అద్దంకి మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం-2 నూతన కార్యవర్గం ఎంపిక ఆదివారం రాత్రి జరిగింది. విజయవాడ రెవిన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రకార్యవర్గ సమావేశంలో అద్దంకి, మార్టూరు, ఇంకొల్లు మండలాల శాఖల పక్షాన బాపట్ల జిల్లా శాఖ-2 కార్యవర్గాన్ని ఎంపికచేశారు. అధ్యక్షులుగా రావుల బాపయ్య(మార్టూరు), కార్యదర్శిగా కరి కమలేశ్వరరావు (గంగవరం) కోశాధికారిగా పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి (అద్దంకి)నీ నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈసందర్భంగా నూతన కమిటీని అద్దంకి శాఖ అధ్యక్షులు షేక్ మస్తాన్, కార్యదర్శి తేళ్ళ కృష్ణయ్య, మార్టూరుశాఖ అధ్యక్షులు షేక్ కమాలుద్దీన్, కార్యదర్శి పి. చిట్టిబాబు, హరినాల ప్రసాదరావు, ఇంకొల్లు అధ్యక్షులు యర్రగుండ కృష్ణమూర్తి, కోశాధికారి తూమాటి ఆంజనేయులు, పొనుగుపాటి వెంకట సుబ్బారావు, ఆవుల హనుమంతరావు, ఉప్పాల వెంకట గోపాలరావు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



చీమకుర్తి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఎదురుకుంటున్న కొన్ని సమస్యలు పరిష్కరానికి జరుగుతున్న కాలవ్యాపకాన్ని గుర్తు చేస్తూ ఎస్ఎఫ్ఐ చీమకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ మరియు ఇంటర్ విద్యార్థులతో నిరసన ర్యాలీ మరియు చీమకుర్తి బస్టాండ్ సెంటర్ లోరాస్తా రోకో ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి. దేవరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సానుకూల మైన ప్రకటన రాకపోతే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు నిర్వహిస్తాం. చలో విజయ వాడకు పిలుపునిస్తాం అని చెప్తూ డిమాండ్స్‌ను తెలియచేసారు. డిమాండ్స్‌లో విద్యా దీవెన వసతి దీవెన బకాయిల విడుదల చేయాలని సంక్షేమ హాస్టళ్లకు మేస్ చార్జిలు విడుదల చేయాలని, వాటిని ధరలకు అనుగుణంగా నిర్ణయించాలని, అమ్మకు వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15000 ఇవ్వాలని, జీవో నెంబర్ 77 రద్దుచేసి పిజీ చదివే విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపచేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రకాశం జిల్లా యూనివర్సిటీకి నిధులు కేటాయించాలని చీమకుర్తిలో డిగ్రీ ఎగ్జామ్ సెంటర్‌ని ఏర్పాటుచేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వాసుబాబు మండల నాయకులు నాగుల్ మీరా, ప్రవీణ్, ప్రసాద్, ప్రేమ్ కుమార్, మణి పాల్గొన్నారు.

## చీమకుర్తిలో పారిశుధ్య కార్మికుల ధర్నా




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఏళ్ళ తరబడి పరిష్కారానికి నోచుకోని స్థానిక సమస్యల పైన, చట్టభద్ధమైన సెలవులు, పనిముట్లు, రక్షణ పరికరాలు, డెత్,సిక్ పోస్టుల లో బిడ్డలకు ఉద్యోగాలు, సాధారణ ప్రమాద మరణాలకు ఎక్సగ్రేషియా చెల్లింపు, నాలుగురకాలైన ఇపిఎఫ్ ఖాతాలను ఒకే ఖాతా క్రింద జమచేయకపోవడం, ఇఎస్ఐ అమలుతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యలపై సోమవారం చీమకుర్తి మునిసిపల్ కార్యాలయం వద్ద చీమకుర్తి మునిసిపల్ వర్కర్స్ (సీఐటీయు) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. సీఐటీయు నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ స్థానిక సమస్యలతోపాటు సమ్మె ఒప్పందాలు అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య క్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షకార్యదర్సులు పి. ఏడుకొండలు, పి. పద్మ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకిలో మెగా జాబ్ మేళా

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అసిస్ట్, నిపుణ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 29 మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ రవీంద్ర తెలిపారు. పట్టణంలోని కామేపల్లి కళ్యాణమండపం నందు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

ఈ జాబ్ మేళాలో 1000 మందికి పైగా ఉద్యోగ కల్పనతో 25 కంపెనీలు పాల్గొననున్నాయన్నారు. 10వ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రవీంద్ర తెలిపారు.

## "మానవులందరికి భగవద్గీత" పుస్తకావిష్కరణ



అద్దంకి మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచారపరిషత్ స్థానిక వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులచే డా. ఆకెళ్ళ విభీషణశర్మ రచించిన "మానవులందరికి - భగవద్గీత" పుస్తకావిష్కరణ సోమవారం జరిగింది. మెయిన్ రోడ్ లోగల ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో టిటిడి దాస సాహిత్య ప్రాజెక్టు కోఆర్డినేటర్, టిటిడి హిందూ ధర్మ ప్రచారమండలి సభ్యులు చెన్నుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ భగవద్గీత లోని 18 అధ్యాయాల విషయాలు క్రోడీకరించి సామాన్య మానవులకు ముఖ్యంగా విద్యార్థులకు భగవద్గీత సారమును అందించడమే ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అద్దంకిలో చెన్నుపల్లి నాగేశ్వరరావు, ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద, బల్లికురువ మండలంలో మాదాల దానయ్య 9989543467, సంతమాగులూరు మండలంలో పుట్టా వీరాంజనేయులు 9133456969, మార్టూరు మండలంలో పెద్దిశెట్టి వేంకటాద్రి 6300363963, పంగులూరు మండలంలో ధూళిపాళ్ళ పార్వతి 8977788209, టిటిడి కల్యాణమండపం, సంతపేట, ఒంగోలు వారి వద్ద నుండి కార్యాలయ సమయంలో స్కూల్ ముద్ర సంతకం చేసి ఉచితంగా పొందవచ్చు. పుస్తకావిష్కరణలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, రిటైర్డ్ ఆర్‌జేడి యు దేవపాలన, ప్రముఖ కవి చెన్నుపాటి రామాంజనేయులు,సాహితి విశ్లేషకులు అన్నమనేని వెంకట రావు, సృజన అధ్యక్షులు దివాకర్ దత్తు,వారనాసి రఘురామశర్మ, తాళ్ళూరి బాబూరావు, రిటైర్డ్ టీచర్ అడుసుమల్లి అనంతు కోటేశ్వరరావు, మాదాల దానయ్య, పుట్టా విరాంజనేయులు, పెద్దిసెట్టి వెంకటాద్రి, రామిసెట్టి రవి, జాస్తి వెంకటేశ్వర్లు, మారం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కనిగిరి పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశవరావు మాట్లాడుతూ మార్కాపురంలో అక్రమంగా తొలగించిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 16 రోజుల సమ్మె కాలానికి మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్ ప్రసాద్, ఓబయ్యా, లక్ష్మయ్యా, రవి, ఆనంద్, ఎలీషా, రవణమ్మ, అంకమ్మ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లకమ్మ పరివాహకంలో నాలుగోరోజు కొనసాగిన సరిహద్దు సర్వే



అద్దంకి మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ నది పరివాహకంలో సోమవారం సరిహద్దు సర్వే కొనసాగింది. గుండ్లకమ్మ పరివాహకంలో సర్వేజరపి, కార్తీక మాసం నాటికి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే విధంగా ఏర్పాటు చేయాల్సిందిగా ప్రజా సంఘాల తరపున మన్నం త్రిమూర్తులు న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగా న్యాయమూర్తికి విన్నవించిన రెవిన్యూ అధికారుల హామీ మేరకు గుండ్లకమ్మ నదిలో శుక్రవారం నుంచి గుండ్లకమ్మ సర్వేపనులు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం గుండ్లకమ్మ వంతెనకు దక్షిణం వైపున సరిహద్దు కొలతలు చేశారు. అక్కడ నుంచి నర్రావారిపాలెం రీచ్ వరకు కొలతలు కొనసాగాయి. కొలతల వంపులు తిరిగే ప్రదేశంలో ఎరుపు,తెలుపు జెండాలను ఉంచుతూ సర్వే కొనసాగింది. మండల సర్వేయర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఆరుగురు సిబ్బంది ఆమెకు సహకారం అందించారు. మరోరెండు రోజులపాటు నదికి తూర్పు దిక్కులో మణికేశ్వరం వరకు సర్వే కొనసాగుతుందన్నారు. అనంతరం నదికి పడమర దిక్కులో సర్వే పనులు చేయనున్నట్లు సర్వేయరు తెలిపారు.

## రోటరీ ఆధ్వర్యంలో 433వ రక్తదానం



అద్దంకి మేజర్‌న్యూస్: డెంగ్యూ జ్వరం వలన ప్లేట్ లెట్స్ పడిపోయి రక్తం అత్యవసరంగా ఎక్కించవలసిన గోపాలపురం నివాసి నూతలపాటి హరిబాబుకి, రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సాహం తో అద్దంకికి చెందిన గుమ్మడి సుబ్బారావు చేత రక్త దానం చేయించారు.

ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. రక్తదానాన్ని ప్రోత్సహించిన చుండూరి మురళీ సుధాకరరావుని, రక్త దాత సుబ్బారావు ని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సభ్యులు అభినందించారు.

## నేడు సోమవరప్పాడులో గ్రామసభ

కొరిశపాడు : మండలంలోని రీ సర్వే ముగిసిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్లు మండల తహశీల్దార్ తెలిపారు. దీనిలో భాగంగా నేడు సోమవరప్పాడు గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద ఉదయం 10 గంటలకు గ్రామసభ నిర్వహించబడుతుందని, ఈ గ్రామ సభకు తనతోపాటు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, వి.ఆర్.ఓ., గ్రామ సర్వేయర్లు పాల్గొంటారని, రైతులు గ్రామ సభలో పాల్గొని వారి సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయాలని తహశీల్దార్ కోరారు.

## 30న చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం.

చీమకుర్తి, మేజరన్యూస్: ఈనెల 30వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు మున్సిపల్ గోపవరపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, కావున సమావేశానికి వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ బృందం విస్తృత పర్యటన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నవంబర్ 3వ తేదీ ఒంగోలులో జరుగు మాదిగల ఆత్మీయ సభను జయప్రదం చేయడం కోసం కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలంలోని వెదుళ్ళ చెరువు, రాళ్లపల్లి, పందవ నాగులారం, గుమ్మల కర్ర, జాలపాలెం, పూలు కుంట్ల, గుడిపాటిపల్లి పలు గ్రామాల్లో గ్రామ సభ ఏర్పాటు చేసి మాట్లాడుతున్న కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జి జెపి రాజు మాదిగ, వెలిగండ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ, కుమ్మరి కుంట రాజు మాదిగ ఆయా గ్రామాలను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పైన తెలుపబడిన గ్రామాల్ల సందర్శించిన జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 3న మందకృష్ణ మాదిగ సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత తొలిసారిగా ఉద్యమానికి పురిటి గడ్డ అయినా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంకు వస్తుండగా కనిగిరి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

## పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అన్ని దానాలలో కల్లా రక్తదానం మిన్న అని నిజాంపట్నం ఎస్సై కే. తిరుపతిరావు తెలిపారు. అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ తూషార్ డూడి ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పి ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం రేపల్లె సబ్ డివిజన్ ఏరియాలోని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి నిజాంపట్నం పోలీస్ స్టేషన్ తరుపున ఎస్సై కే. తిరుపతిరావు, మరియు కానిస్టేబుల్ ఈ ఊరి వెంకటేశ్వరరావు, హొంగార్డ్ శివ శంకర్, మరియు నిజాంపట్నం కి చెందిన ఐదుగురు యువకులు పోలీస్ స్టేషన్ తరపున రక్తదానం చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతిరావు సోమవారం తెలిపారు.

## ఎంజాయ్మెంట్ సర్వేపై గ్రామసభ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 224కు సంబంధించి ఇటీవల నిర్వహించిన ఎంజాయ్మెంట్ సర్వేపై మంగళ వారం ఉదయం 11 గంటలకు రేగులచెలక సచివాల యం వద్ద గ్రామసభ నిర్వహించబడునని మండల తహ శీల్దార్ డి.మంజునాధరెడ్డి తెలిపారు. 224సర్వే నెంబరుకు సంభందించి ఆసక్తిగల రైతులు, ప్రజలు భూమికి సంబంధించిన వివరాలు పత్రాలు తీసుకుని రావలసినది గా రైతులకు తెలుపుతున్నట్లు తహశీల్దార్ మంజునాధరెడ్డి అన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం



చీరాల, మేజర్‌న్యూస్: పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో పోలీస్ సిబ్బంది రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి జగదీష్ నాయక్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీసులు రక్తదానం చేసి సామాజిక స్పృహను సాటి చెప్పారన్నారు .పోలీస్ సిబ్బందితోపాటు పుర ప్రజలు కూడా రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెంట్ సుభాషిణి, పట్టణ సీఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, శివకుమార్, కమలాకర్, సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ గిద్దలూరు నగర పంచాయతీలోని మున్సిపల్ కార్మికులకు పనిముట్లు, సబ్బులు, బట్టలు ,నూనెలు, చెప్పులు ఇవ్వాలని కోవిడ్ కార్మికులకు 21వేలు జీతం అమలు చేయాలని, డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం స్కిల్ సెమిస్కిల్డ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, అందరి కార్మికులకు 21000 జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులను అదనంగా తీసుకోవాలని, కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని అన్నారు. అనంతరం గిద్దలూరు మున్సిపల్ మేనేజర్ గారికి సమస్యలతో కూడుకున్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.మురళి, పి.పాపయ్య, కే.బాలయ్య, పి రవికుమార్, ఐ.చంటయ్య, చెన్నమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్లకు కమిషన్ పెంచాలి జీఎస్టీ ఎత్తివేయాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: మచిలీపట్నం ఎల్ఐసి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్లకు కమిషన్ పెంచాలని, జీఎస్టీ ఎత్తివేయాలని, పాలసీదారులకు పాలసీలపై బోనసు లు పెంచాలని కోరుతూ రేపల్లె బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లు సోమవారం బ్రాంచ్ కార్యాలయం వద్ద గేట్ మీట్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏజెంట్లు పెద్ద పెద్ద నినాదాలు చేస్తూ ఏజెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు డి బసవరాజు మాట్లాడుతూ పాలసీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఎల్ఐసి ల మీద చాలా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారందరి దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుని ఏజెంట్లకు న్యాయం చేకూర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఎం రాంబాబు, ట్రెజరర్ టిడిఎల్ ప్రసాద్, ఉపాధ్యక్షులు చిరంజీవి, జగన్నాధ రావు, ఎస్ పద్మావతి, జాయింట్ సెక్రెటరీ ఉపేంద్ర, ఆర్గనైజర్ సెక్రెటరీ పీవీ సుబ్రహ్మణ్యం, డివిజన్ కార్యదర్శి గరికపాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ భాను ప్రసాద్, యడ్లపల్లి కిషోర్ బాబు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో పిసిబి డిజైన్‌పై వర్క్‌షాప్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం పరిధిలో గల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ డిజైన్‌పై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సోమవారం ప్రకటనలో తెలియజేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 16 నుండి 29 వరకు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌ను సోమవారం పరిశీలించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిసిబి డిజైన్ పై వర్క్‌షాప్‌లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సర్క్యూట్ డిజైన్‌పై ప్రాక్టికల్‌గా వర్క్ షాప్ చేయడం వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరిగి పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. త్వరలో వర్క్ షాప్ ముగియ నందున విద్యార్థులు వేగాన్ని పెంచి పూర్తిస్థాయిలో ప్రాక్టికల్స్ పూర్తి చేయాలన్నారు. ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఎన్వి రాఘవస్వామి, ఎస్.రవీంద్ర, బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ రేపల్లెలో పోలీసులు రక్తదానం



రేపల్లే, మేజర్‌న్యూస్: పోలీసులు ప్రజలకు సేవ చేయడంలో ముందుంటారని అందులో భాగంగానే రక్త దానం చేశారని డిఎస్పి. ఏ శ్రీనివాసరావు అన్నారు సోమవారం పోలీసుల అమరవీరుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా రేపల్లె డివిజన్ పరిధిలో 80 మంది పోలీస్ అధికారులు రెడ్ క్రాస్ సొసైటీ ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్యాలు రావని కొందరు రక్తదానం వల్ల అనారోగ్య పాలవుతారని అపోహ ఉందని అలాంటి అపోహలు ప్రజలు విస్మరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలకు రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ తరఫున బ్రాంచ్ కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, డిఎస్పి శ్రీనివాసరావు, పట్టణ సీఐ మల్లికార్జునరావు, రూరల్ సీఐ సురేష్ బాబులు, ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సైలు, కానిస్టేబుల్స్, ఏఎస్ఐలు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, ఏ ప్రభాకర్ రావు, సయ్యద్ కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి: సీడీపీఓ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలు కేంద్రాలను భాద్యతతో సక్రమంగా నిర్వహించాలని వెలిగండ్ల సిడిపిఓ పి.సరోజిని అన్నారు. సోమవారం సిఎస్ పురంలోని వి.ఆర్.నగర్ అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ముందుగా కేంద్రాల నెలవారీ రికార్డులను పరిశీలించారు. అనంతరం సీడీపీఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీస్కూల్ టైంటేబుల్ పట్ల అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలని తెలిపి పద్ధతిని వివరించారు. అదేవిధంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించి తగుజాగ్రత్తలు తీసుకునేలా కార్యకర్తలు కృషిచేయాలని ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజనం నాణ్యతగా రుచికరంగా అందించాలని కేంద్రాలకు వచ్చిన సరుకుల వివరాలు బాలసంజీవని యాప్ నందు నమోదు చేయాలని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని భాద్యతగా కేంద్రాలను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓ పి.సరోజిని, సూపరవైజర్ దేవకృపావరం, కోఆర్డినేటర్ శామ్యూల్, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేయాలని వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పశ్చిమప్రాంతం సస్యశ్యామలం కావడానికి రాష్ట్రప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యస్‌కె వై.పెదమస్తాన్ సోమవారం స్థానిక తహశీల్దార్ డి.మంజునాధరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసంద ర్భంగా పెదమస్తాన్ మాట్లాడుతూ వెనుకబడిన సిఎస్ పురం మండల రైతుల సమస్యలు తీరాలంటే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి నీరు అందించాలని రైతుల చిరకాల కోరిక నెరవేరుతుందని రాష్ట్రప్రభుత్వం పెద్దలు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాజెక్టు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు, సిపిఐ కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

## ఇంట్లో వృద్ధుడు మృతి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని రాయవరం గ్రామానికి చెందిన గుంటక సత్యనారాయణ తండ్రి వెంకట సుబ్బయ్య( 75) గాండ్ల కులము, అను అతను తన సొంత ఇంటిలో ఒంటరిగా జీవిస్తున్నట్లు, సత్యనారా యణకు బీపీ, షుగర్ రోగాలు ఉన్నట్లు, రోగాలకు మందులు వాడుతున్నట్లు, మృతుడు బాత్రూంలోకి వెళుతూ ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూంలో పడి చనిపోయి సుమారు ఐదు రోజులు అయి ఉంటుందని, మృతుడి ఇంటిలో ఎవరు లేనందున మృతుడి ఇంటిలో నుంచి దుర్వాసనలు వచ్చుచుండగా చుట్టుపక్కల వారు గమనించి ఫిర్యాది అయిన ఉషారాణికి తెలియపరిచినట్లు, ఫిర్యాది పోలీస్ స్టేషన్ వచ్చి రిపోర్టు వచ్చిన మేరకు మార్కాపురం రూరల్ ఎస్సై పి.అంకమ్మరావు కేసు నమోదు చేశారు.

## చెల్లని చెక్కు కేసులో కోర్టు ఉద్యోగికి శిక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: చీరాల కోర్టు అమీనాగా పనిచేస్తున్న పాలపర్తి ప్రభాకర్ రావు దర్శికి చెందిన దమాముల చిన్న వీరయ్య వద్ద 2 లక్షల రూపాయలు అప్పు తీసుకొని బాకీకి సంభందించి రెండు లక్షలకు చెక్కు ఇవ్వడం జరిగింది. చిన్న వీరయ్య ఆ చెక్కులను బ్యాంకులో వేయగా అవి బౌన్స్ అయ్యాయి. చెక్ బౌన్స్ కేసు ఒక సంవత్సరం విచారణ జరిగి ఆ నేరం రుజువైనందున సోమవారం కనిగిరి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర నిందితునికి శిక్ష విధించడం జరిగింది. సోమవారం కోర్టుకు హాజరుకానందున దోషిని ఎక్కడ ఉన్నా తక్షణమే అరెస్టు చేసి పట్టుకొని రావలసినదిగా నాన్ బె యిల్ బుల్ అరెస్ట్ వారంట్ జారిచేసి పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. దోషిని కోర్టులో హాజరుపరచిన తర్వాత శిక్ష కాలం ఎంత అనేది తెలియజేస్తామని చెప్పారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు: సీఐ జి.అసాన్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అసాన్ ప్రభుత్వ ప్రవేటు ప్లేస్‌లలో మద్యం సేవిస్తున్న వారిపై మంగళవారం విరుచక పడ్డారు. మంగళవారం ఉదయాన్నే ఎన్ఎస్పీ కాలనీలోని జీప్ స్టాండ్ దగ్గర మద్యం సేవిస్తున్న వారిపై ఆయన విరుచక పడ్డారు. ప్రభుత్వ ప్రవేటు స్థలాల్లో మధ్యమ సేవిస్తే తాట తీస్తా అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఈ ఘటనపై మండల కేంద్రంలో ప్రజానీకం ఆయనను ప్రసం శిస్తున్నారు. నిత్యం హాస్పిటల్, స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే వారు పక్కన ప్రభుత్వ జూనియర్ కళాశాల విధ్యార్థులు ఎవరికి చెప్పు కోలేక నానా ఇబ్బందులు పడుతున్న సమయంలో స్పందించిన సిఐని ప్రశంసిస్తున్నారు.

## కెనరా బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రైవేటు రంగ సంస్థ కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ అఖిల్ కోరారు. సోమవారం వెలిగండ్ల కెనరా బ్యాంక్ కార్యాలయంలో ఖాతాదారులతో సమావేశం నిర్యహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వ్యవసాయ రుణాలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రతిరోజూ గోల్డ్ రుణాలు అందిస్తున్నామన్నారు. కెనరా బ్యాంక్ అన్ని వర్గాలకు చేయూతనందిస్తుందన్నారు. వాహనాలు, ఇళ్లు, బిజినెస్ రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. పొగాకు రైతులకు గతంలో 5 లక్షలు ఋణం అందించేవారు. ఇప్పుడు కొత్తగా 7 లక్షలు రూపాయలు అందిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఆఫీస్, సీనియర్ మేనేజర్ రవిశ్రీ, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, రోజ్ ప్రిన్సి ఖాతా దారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దంత పరీక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు కోటారెడ్డి నగర్ నందు శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో శ్రీ చైతన్య వారి సెంట్రల్ ఆఫీసు విజయవాడ వారు ప్రతి నెల నిర్వహించు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా హెల్త్ ఇండియా కార్యక్రమం కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రెసిడెంట్ డెంటల్ డాక్టర్ జి.మహేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మహేష్ మాట్లాడుతూ దంత సమస్యలు, వాటి నివా రణోపాయాలు తీసుకో వలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరు కష్టంతో కాకుండ ఇష్టంతో చదివి విద్యా సంస్థకు, తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ జి.బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ బి.సురేష్, ఏఓ సురేష్ నాయుడు, ఆర్ఐ అనిల్ కుమార్, కోఆర్డి నేటర్ శ్రీనివాసులు, 10వ తరగతి ఇంచార్జ్ మోహన్ రావు, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ల ద్వారా నీటిని అందించండి

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని వైడిపాడు ఎస్సీ పాలెంలో ఇదివరకు ట్యాంకర్లతో వాటర్ సర్ఫర్ చేస్తున్నారు గత వారం రోజుల నుంచి ట్యాంకర్లు ఆఫ్ చేశారు. ఇందువలన ప్రజలు చాలా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎస్సీ పాలెంలో అట్లీస్ట్ సింగల్ మోటార్ కూడా లేదు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు పండ్లకు వెళ్లి ఇంటికి వచ్చే టయానికి చుక్క నీరు కూడా లేకపోవడంతో నీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. దీన్ని ప్రభుత్వం స్పందించి మండల అధికారులు గ్రామ అధికారులు దీని పరిశీలించి ఎస్సీ పాలెంలో మళ్లీ ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించే సదుపాయం కలిగించి లేదా సింగిల్ మోటార్లతో నీటి సమస్యను తొలగించాలని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దయచేసి దీన్ని త్వరగా స్పందించండి.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం వ్యవసాయ శాఖ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమావేశం మండల వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంకు ఒంగోలు ఆత్మ డిపి డి బాలసుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంకు జలవనుల కేంద్రం సమన్వయకర్త ఎన్ రామ్మోహన్రావు పాల్గొని మాట్లాడుతూ రేపటి నుంచి ఆరు రోజులు పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పంటలు సాగు చేయు, సాగుకు ఆసక్తి గల ఉన్న 40 సంవత్సరాల లోపు వయసు ఉన్న యువ రైతులకు జరగనున్న శిక్షణ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు ఆత్మ ప్రకాశం వారి సౌజన్యంతో గ్రామీణ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఈనెల 29 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు ఆరు రోజులు శిక్షణ కార్యక్రమం జరుగును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నుంచి సహాయకులు వెంకట్రావు వ్యవసాయ అధికారిణి వెంకట శేషమ్మ, విస్తీర్ణ అధికారులు శ్రీరేఖ, జహీర్, ప్రకృతి సిబ్బంది పెద్దిరాజు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తాసిల్దారు వారి కార్యాలయంలో ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వరసాంప్రదాయని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి అన్నారు. డిప్యూటీ తాహసిల్దార్ కిషోర్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టును 1996వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని నేటికీ 80 శాతం వరకు ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయని రెండవ టన్నెల్ ఐదు కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు టన్నెల్ నుండి రిజర్వాయర్ వరకు నిర్మించిన కెనాల్ కు 5 కిలోమీటర్లు లైనింగ్ పనులు మరి ఇతర పూర్తికాని పనులకు సుమారు రూ 800 కోట్ల రూపాయల అవసరమవుతాయని రిజర్వాయర్ పరిధిలోని 11 ముప్పు గ్రామాల్లో ప్యాకేజీ లబ్ధిదారులు 7500 మందికి పరిష్కారం చేయడానికి రూ 1065 కోట్లు కలుపుకొని 2000 కోట్ల వరకు వెలుగొండ ప్రాజెక్ట్ కు బడ్జెట్‌లో నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచూటి రామయ్య,శాఖ సభ్యులు బ్రహ్మయ్య, సిద్దయ్య, ధనలక్ష్మి, వెంకటయ్య పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావుకి ఘన సన్మానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మేజర్ గ్రామ పంచాయతి కార్యదర్శిగా శివ కోటేశ్వరరావు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక అధ్యక్షతన సచివాల ఉద్యోగస్తులు సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిత్తూరి హారిక మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు పరిష్కరించి. పంచాయతీకి మంచి పేరు తెస్తారని ఆశిస్తున్నాను. వర్షాకాలంలో పారిశుద్ధ్యం పనులు సకాలంలో చేపట్టాలని కోరారు. కార్యదర్శి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సెక్రటరీ. గ్రామ సచివాలయం సిబ్బంది, కృపాచారి, బ్రహ్మాచారి, శేషిరెడ్డి, మందగిరి వర్ధన్, కిషోర్ కుమార్, వార్డు నెంబర్లు తాటిరెడ్డి సుబ్బారెడ్డి, బోళ్ల బాలకృష్ణారెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్ట్‌కు రూ.2వేలు కోట్లు నిధులు కేటాయించాలి



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్థానిక తాసిల్దార్ రజిని కుమారికి దర్శి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎం రమేష్ బాబు కలిసి వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకై రూ.2000 కోట్లు తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరిగి 30 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పూర్తి కాకపోవడం పాలకులకు జిల్లా మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం తుదిదశకు చేరిందని వెంటనే 2000 కోట్లు నిధులు కేటాయించి, ప్రాజెక్ట్ బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి ముంపు గ్రామాలను ఖాళీ చేయించి ప్రాజెక్టులో నీరు నింపాలని ఆయన కోరారు. సిపిఐ విజ్ఞప్తి మేరకు రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు సందర్శనకు రావటం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పశ్చిమ ప్రకాశం వరప్రదాయని అయినా వెలుగొండను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పరిధిలో కెనాల్స్ ను తవ్వి చిన్న కాలువల ద్వారా నీటిని దిగువకు విడుదల చేసే విధంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం కురిచేడు ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, పాల్గొన్నారు.

# విస్తృతంగా టీడీపీ సభ్యత్వ నమోదు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల మండలంలో ఇప్పటి వరకు నేను 200 రెన్యువల్ కొత్త సభ్యత్వ నమోదు చేయటం జరిగింది. దోర్నాల మండలంలోని నాయకులకు కార్యకర్తలకు బూతు ఇంచార్జీలకు సభ్యత్వ కార్యక్రమంలో ఇబ్బందులు ఉన్న ఏ గ్రామంలో అయిన ఏ బూతులో అయిన రెన్యువల్ కానీ కొత్త సభ్యత్వం చేయించాలి అనుకుంటే ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు నాకు పోన్ చేసిన యెడల నేను సభ్యత్వ నమోదు చేయుటకు సిద్ధంగా ఉన్నాను. యర్రగొండపాలెం నియోజ కవర్గంలో దోర్నాల మండలం సభ్యత్వ నమో దులో ముందు వరుసలో ఉండే విధంగా చూసుకోవాలి అని మండల నాయకులకు కార్యకర్తలకు బూతు ఇంచార్జీలకు తెలి యజేస్తున్నాను. సభ్యత్వ నమోదు చేయించాలి అనుకుంటే నా పోన్ నెంబర్స్ 8096701639, 8555838759 ఈదర మల్లయ్య ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు. సి.ప్రధాన కార్యదర్శి యూనిట్ 41 ఇంచార్జీ తెలిపారు.

## మంత్రి చొరవతో విద్యుత్ అంతరాయానికి చెక్



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని వేమవరం 33/11 కెవి సబ్ స్టేషన్ ఇండస్ట్రియల్ ఫీడర్ నందు సుమారు 50 విద్యుత్ కనెక్షన్ల వలన తరచూ విద్యుత్‌కు అంతరాయం ఏర్పడేది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో రూ.24 లక్షల నిధులతో ఇండస్ట్రీస్‌కు మెరుగైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్ నందు 1 బ్రేకర్, 2 కెయం మేర 11కెవి లైన్ ఏర్పాటు చేశారు. సోమవారం మార్టూరు ఎడిఇ యమ్.సురేంద్ర బాబు, అద్దంకి ఈఈ మస్తాన్ రావు, బల్లికురవ ఎఇ శ్రీనివాసరావు వేమవరం సబ్ స్టేషన్ను పరిశీలించారు. అనంతరం పరిశ్రమల యాజమాన్యాలతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రానైట్ ఫ్యాక్టరీ యాజమానుల సంఘం తరుపున చిట్టిపోతుల మస్తానయ్య, యమ్. వేణు, జి.సుబ్బారావు తదితరులు హాజరై పలు సమస్యలు తెలిపారు. వాటిని వెం టనే పరిష్కరిస్తామని విద్యుత్ అదికా రులు హామీ ఇచ్చారు. అనంతరం పరిశ్ర మలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుండటంతో పరిశ్రమల యజమా నులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## లంపి స్కిన్ డిసీస్ నివారణకు తగిన చర్యలు

**- డాక్టర్ బేబీ రాణి**



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో ఆవులకు లంపి స్కిన్ డిసీస్ వచ్చి చనిపోయాయి అనే విషయం తెలుసుకున్న ప్రకాశం జిల్లా పశువర్ధక శాఖ సంచారకులు డాక్టర్ బేబీ రాణి వెంటనే స్పందించి హుటా హుట్టిన సోమవారం కురిచేడు మండలంలోని పొట్లపాడు గ్రామంలో రైతులతో పశుపోషకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆవులకు ఎద్దులకు సంభవించే లంపి స్కిన్ వ్యాధులకు సంబంధించి మే నెలలో గోట్ ఫార్మ్ వ్యాక్సిన్ ముందస్తు నివారణ చర్యగా వేయటం జరిగిందనీ, బూస్టర్ డోస్‌ను కూడా ఇవ్వాల్సిందిగా కురిచేడు మండల పశు వైద్య అధికారి ఏడిఏ నాగేశ్వరావుకు సూచించారు. అనంతరం కురిచేడులో పశు శాఖ ఏడిఏ వైద్యులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లంపి స్కిన్ డిసీస్ నివారణ కొరకు బూస్టర్ డోస్ ను ఆవులు ఎద్దులకు ఇవ్వటం జరిగింది.

## రైతు బజార్, డంపింగ్ యార్డ్‌ను తనిఖీ చేసిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి పర్యటించారు. నందమూరి తారక రామా రావు కూరగాయల మార్కెట్ వద్ద గల ఆ రైతు బజార్ ను పరిశీలించి అమ్మకం దారులను కల్పించిన సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జమ్ములపాలెం రోడ్డు నందు గల డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు.లేగసీ వేస్ట్ (వారసత్వ వ్యర్థ్యాలను)ను వేరు చేసే యంత్రమును ఆయన పరిశీలిం చారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ వారి వార్షిక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ, గుంటూరు వారి ఆధ్వర్యంలో మండల న్యా య సేవా కమిటీ, బాపట్ల వారు జాతీ య లోక్ అదాలత్ ను ది. 14.12. 2024న నిర్వహించుచున్నారు. ఈ జాతీ య లోక్ అదాలత్ నందు అన్ని రకాల సివిల్ కేసులు, భరణం కేసులు, గృహ హింస కేసులు, మోటార్ ప్రమాద కేసు లు, రెవెన్యూ కేసులు,బ్యాంకు కేసు లు,చెక్ బౌన్స్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, ముందస్తు రాజీ చేసుకోదలచిన కేసులు ఇరు పక్షాల మధ్య సామరస్య పూర్వకంగా రాజీ చేసి పరిష్కరించబడును. కావున బాపట్ల న్యాయస్థానాల పరిధిలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచు కుని తమ వివాదాలను శాంతియుతంగా రాజీ చేసుకుని పరిష్కరించుకోవాలి అని తెలిపారు డి.శ్రీనివా సులు 11వ అదనపు జిల్లా జడ్జి, తెనాలి ఎఫ్.ఎ.సి.చైర్మన్ మండల లీగల్ సేవా కమిటీ బాపట్ల.

## ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం టీచర్స్ కాల నీ వద్ద గల ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ కాల నీను బాపట్ల జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం ముని సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి గృహనిర్మాణ శాఖ అధికా రులతో కలిసి పరిశీలించారు. కాలనీ వాసు లను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్, శాసన సభ్యుల వారి దృష్టికి వారి సమస్యలను తెలియజేస్తానన్నారు. విద్యు త్ సౌకర్యం, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం గూర్చి అధికారులతో మాట్లాడారు. గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ జీ.వి.ఎస్.ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

## తెదేపా సీనియర్ నాయకుడుకి నివాళులర్పించిన ఎమ్మెల్యే



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూ రు గ్రామం నత్తల వారి పాలెం కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దాల బాబురావు మృతి చెం దగా బాబురావు పార్థివ దేహానికి బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మండల కన్వీనర్ మహ మ్మద్ అఫ్జల్, బడుగు కృష్ణ, నాగరాజు పలువురు నాయ కులు నివాళులు అర్పించారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం: సలగల



బాపట్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడుపుతుందని బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు చెప్పారు. సోమ వారం బాపట్ల పట్టణంలోని ఆయన కార్యాలయంలో మీడి యాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. అప్పుల ఊబిలోనూ సకాలంలో పెన్షన్లు జీతాలు అందిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతుం దన్నా రు. గత ప్రభుత్వం అభివృద్ధిలో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేస్తే ప్రస్తుతం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని తెలిపారు. నాలుగు నెలల లోనే 175 నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేశారని ఉచిత ఇసుక పాలసీమ అమలు చేస్తూ కూలీలందరికీ పని కల్పించే విధంగా చర్యలు చేపట్టార న్నారు. అదేవిధంగా రాజధాని అమరావతిని వేగంగా అభివృ ద్ధి చేస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను పునరావడం కాకుండా చర్యలు చేపట్టారన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో దీపం పథకం అమలు చేసి సూపర్ సిక్స్ పథకాల అమలకు చర్యలు చేపట్టారన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత**

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గతంలో సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందించే వారిని ప్రస్తుత రోజులకు అనుగుణంగా ప్రమాద బీమాను 5 లక్షల రూపాయలకు పెంచి కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత కల్పిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలుగా ప్రకటించడం జరిగిందన్నారు సభ్యత్వ నమోదును ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త తప్పనిసరిగా సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు.

## వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలు గొండ ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయటానికి సంపూర్ణ బడ్జె ట్ ఏకకాలంలో కేటాయించి వెంటనే పూర్తి చేయుటకు ప్రభుత్వం చొరవ చేయాలని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేశా యి. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జన విజ్ఞాన వేదిక రజక వృత్తిదారుల సంఘం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తదితర సంఘాల నాయకత్వం స్థాయి నాయకు లు వెలుగొండ ప్రాజెక్టు సమగ్ర పరిశీలనకై పర్యటన చేసినారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిర్వాసితు లకు రెండవ 10 సంపూర్ణంగా పూర్తి చేయుటకు మొదటి రెం డవ 10 రక్షణ కవచం ఏర్పాటు చేయుటకు ప్రధాన కాలు వల నిర్మాణం కాలువలపై బ్రిడ్జిలు ఏర్పాటు తదితర అనేక పనులు పెండింగ్లో ఉన్నాయని వీటికి సుమారు 4500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఒక నిర్వాసితులకే 1400 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు.తక్షణమే ప్రస్తుత ప్రభుత్వం ఏకకాలంలో బడ్జెట్ కేటాయించి సకాలంలో పూర్తి చేయుటకు అవసరమైన యంత్రాంగాన్ని పర్యవేక్షణలో పెట్టి త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని వీరు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఓమాల కొండారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు బ్రహ్మారెడ్డి, ఐకో ఉపాధ్యాయ సంఘం నాయకులు రుచేంద్ర బ్రహ్మారెడ్డి, కనిగిరి మండలం ఉపాధ్యక్షులు ధనుంజయ దంపతులు, మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ సంఘం నాయకురాలు కొండమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా బిడ్డను ఆదుకోవాలని కలెక్టర్ ను కోరిన చేనేత కుటుంబం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయితీ చేనేతపురి గ్రామానికి చెందిన చేనేత కుటుంబం తమ ఆర్థిక పరిస్థితులు సవ్యంగా లేని కారణంగా మానసికంగా శారీరకంగా వికలాంగురాలైన తన కూతురు ఉష ను పోషించగలిగే శక్తి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సోమవారం ప్రజా సమ స్యల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ జేవి మురళి ని కలిసి వినతిపత్రం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నా యి. చేనేత కుటుంబానికి గుర్రం చెందిన వెంకట సుబ్బ య్య, శివ పార్వతి దంపతులు చేనేత వృత్తిపై ఆధార పడి జీవిస్తున్నారు. వారి కుమార్తె ఉష 17 సంవత్సరములు వచ్చి నప్పటికీ మానసికంగా శారీరకంగా వికలాంగురాలు అయిన కారణంగా పోషణ భారం కుటుంబంపై తీవ్రంగా పడటంతో కుటుంబ పోషణ కష్టతరమైందని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రంలో తెలిపారు. మిగిలిన ముగ్గురు పిల్లలతో కుటుంబ పోషణ భారం, కుటుంబ యజమాని అయిన వెంకట సుబ్బయ్య హృదయ సంబంధ వ్యాధితో అనా రోగ్యా నికి గురికావడం కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టివేసిందని శివ పార్వ తి కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాల తన బిడ్డ ను ఆదుకుని సహాయం చేయాలని ఆమె వినతిపత్రంలో అభ్యర్థించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జెవి మురళి మాట్లాడుతూ వికలాంగురాలు కోటాలో ఆమెకు ప్రభుత్వం నుండి అందవలసిన సహాయ సహకారాలు అన్ని విధాల అందించే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని శివపార్వతి మీడియాకు తెలిపారు.

## పేదవాడికి పండగ పూట పచ్చడి మెతుకులు: జేబి శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో ధరలు నియంత్రించలేకపోతున్నారని నిన్న మొన్నటిదాకా ఇసుక దొరక్క కార్మికులు రోడ్డున పడ్డారని పండుగ రోజున పొంగలి పప్పు తినాలన్నా కోరిక అధిక ధరల కారణంగా తీరేలా లేదని, పేదవాడు పండగ పూట పరచడన్నానికే పరిమిత మవుతున్నాడని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెదనందిపాడు ఫ్లైఓవర్ ప్రారంభంలో అంబేద్కర్ బొమ్మ ముందర నాయ కులు, కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్య క్రమంలో బాపట్ల జిల్లా సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ పండుగ దినాల్లో పేదవాడు రెం డు పూటలా తిండి తినలేక ఇబ్బందులు పడుతున్నారని నిన్న మొన్నటి వరకు కార్మికులు ఇసుక లేక పని లేక వీధుల పాలయ్యారని, కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పేదవానికి ఆకలి తీర్చే విధంగా ఆలోచించాలని నిత్యవసర వస్తువులు ధరలు చూస్తే ఆకాశం నుంచి దిగి వచ్చే పరిస్థితి కనిపించలేదని వ్యవసాయ మార్కెట్ చూస్తే ఆకుకూరలు పది కి మూడు కట్టలు ఇచ్చే రోజులు పోయాయని ఒక కట్ట 15 అమ్మే స్థితికి వచ్చిందని నూనె పప్పు దినుసులు ఎవరికి నచ్చి నట్టు వాళ్ళు అధిక ధరలతో అమ్ముతున్నారని చేతికి అంది నంత దోపిడీ జరుగుతుందని ఈ పరిస్థితులను చక్కబె ట్టాల్సి న అధికారులు ఏసీ గదులుకే పరిమితమ య్యారని కావున నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించే ఏర్పాటు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మామిడి బత్తుల అశోక్, సుబ్బారెడ్డి, ఫణి, మురళి, అంజి, జాన్సన్, నాగరాజు, నరసింహ, సతీష్ పాల్గొన్నారు.

## ఒకటో తేదీన పెన్షన్ పంపిణీ చెయ్యాలి

**- మున్సిపల్ కమిషనర్**



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యన్. టి. అర్ భద్రత భరోసా పెన్షన్‌లు పంపిణీ చేయు సిబ్బం దితో సాయంత్రం మునిసి పల్ కమీ షనర్ జి. రఘునాథ రెడ్డి పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు సచివాల యలా వారీగా సమీక్షించారు. పెన్షన్ పంపిణీ చేయు సిబ్బందిని కేటాయిం చబడిన లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.1 నవంబర్ తెల్లవారు జాము నుండే లబ్దిదారులకు పెన్షన్ ల పంపిణీ జరగాల న్నారు.ఎట్టి పరిస్థితు లలోను పెన్షన్ల పంపిణీలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకొనడంలో వెను కాడేది లేదన్నారు. సచివాలయాల వారీగా నియమించిన నోడల్ అధికా రు లందరూ పెన్షన్ల పంపిణీ తీరును ఎప్ప టికప్పుడు కార్యా లయమునకు తెలి యజేస్తూ పెన్షన్ల పంపిణీ వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశము నందు మునిసిపల్ ఇంజ నీర్ కృష్ణారెడ్డి, పట్టణ ప్రణాళిక అధి కారి మల్లికార్జున రావు, మునిసిపల్ మేనేజర్ పి. లక్ష్మయ్య, రెవెన్యూ ఆఫీసర్ షేక్. జబ్బార్, పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విచారించి అర్జీలు పరిష్కరిస్తాం: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్. ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహి ంచారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారులు వారి కష్టాలను, బాధలను, వివిధ సమస్యలను స్వయ ంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఎస్పీ వారి సమస్యలను విని, వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబం ధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లా డి ఫిర్యాది దారుల సమస్యల ను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగ పరిష్కరించి, బాధితులకు న్యాయం చెయ్యాలని ఆదేశించారు. అర్జీలను చట్ట పరిధిలో విచారించి పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదా లు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమ స్యలతో 44 మంది ఫిర్యాది దారులు అర్జీలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలే శ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాస రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.